


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 248, పేజీలు - 08
ఆదివారం, ఫిబ్రవరి 22, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక HYDERABAD






# కాంగ్రెస్‌లో మెరిట్ లిస్టే ఉంటుంది

## డీసీసీ శిక్షణా శిబిరంలో రేవంత్ కీలక వ్యాఖ్యలు

- పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని తెలిపిన రేవంత్ రెడ్డి
- నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానన్న ముఖ్యమంత్రి
- అందరి కృషి వల్ల తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశానికి స్వాతంత్ర్య తెచ్చిన 140 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గాంధీ, ఇందిరా, రాజీవ్ గాంధీలు దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించారని, అటువంటి త్యాగధనుల కుటుంబానికి చెందిన సోనియా, రాహుల్ గాంధీలను అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి మాట్లాడారు.

### అందరినీ కలుపుకుపోవడమే విజయం

కష్టం తెలియకుండా పదవులు పొందే అవకాశం ఉన్నా, ప్రజల కోసం రాహుల్ గాంధీ 4000 కిలోమీటర్ల పాదయాత్ర చేశారని, అలాగే వైఎస్ షర్మిల కూడా వారసత్వ పదవులను ఆశించకుండా తెలంగాణలో 3000 కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఇప్పుడు ఏపీలో పార్టీ కోసం శ్రమిస్తున్నారని వారి అంకితభావాన్ని ప్రశంసించారు. డీసీసీ అధ్యక్షులు తమను తాము జిల్లాకు అధిపతులుగా భావించవద్దని, వ్యతిరేకించిన వారిని అణచివేసే ప్రయత్నం చేయవద్దని రేవంత్ రెడ్డి



సూచించారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రతి నాయకుడి ఇంటికి వెళ్లి మద్దతు కోరానని, ఆ ఐక్యత వల్లే పార్టీ ఓటు బ్యాంకు 2 శాతం నుండి 40 శాతానికి పెరిగి అధికారం దక్కిందని గుర్తు చేశారు. 119 నియోజకవర్గాల్లో 42 లక్షల డిజిటల్ సభ్యత్వాలను నమోదు చేయించడం పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనమని, బాగా పనిచేసిన డీసీసీ అధ్యక్షులకు ఎమ్మెల్యేలుగా, అనుబంధ

2లో..

# ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం

## - ఇంపాక్ట్ సమ్మిట్ డిక్లరేషన్‌కు 88 దేశాల ఆమోదం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అంతర్జాతీయ సహకారానికి సంబంధించి భారత్ కీలక ముందడుగు వేసింది. న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్'ను ఆమోదించారు. భారత్‌తో సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలపడం ప్రపంచ ఏకాభిప్రాయానికి నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ఈ డిక్లరేషన్ ఒక స్పష్టమైన మార్గాన్ని నిర్దేశిస్తోంది. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరి సంక్షేమం, అందరి ఆనందం) అనే భారతీయ తాత్విక సూత్రాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఏఐ ద్వారా లభించే ప్రయోజనాలు ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ సమానంగా అందాలనే ఆశయాన్ని ఇది పునరుద్ఘాటించింది. "వసుధైవ కుటుంబకం" (ప్రపంచమంతా

2లో..

# కామారెడ్డిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

## - భూకబ్జా ఆరోపణలతో సవాళ్లు, రణరంగం

- కాటిపల్లి వెంకటరమణారెడ్డి, షబ్బీర్ అలీల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు
- ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం
- రంగంలోకి దిగి కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కామారెడ్డి (ప్రశ్న న్యూస్) కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజకీయ సెగలు ఒక్కసారిగా మిన్నంటాయి. భూముల కబ్జా ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ నేతలు విసురుకున్న సవాళ్లతో పట్టణం యుద్ధవాతావరణాన్ని తలపించింది. కామారెడ్డిలో గత కొద్దిరోజులుగా సాగుతున్న భూకబ్జా ఆరోపణలు బహిరంగ చర్చకు దారితీశాయి. బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అరోరా భూములను కబ్జా చేశారని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలను సవాల్‌గా తీసుకున్న ఎమ్మెల్యే, దమ్ముంటే తన క్యాంప్ ఆఫీస్ వద్ద బహిరంగ



చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన కాంగ్రెస్ శ్రేణులు చర్చకు సిద్ధమవ్వడంతో ఉద్రిక్తత మొదలైంది. ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరించి, కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ గిరి రెడ్డి

2లో..

# అంతర్జాతీయ వేదికలపై భారత్ పరువు తీయొద్దు

## - ఏఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనపై కేటీఆర్





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌ను కాంగ్రెస్ నేతలు విమర్శల కోసం వాడుకుని అంతర్జాతీయ వేదికపై దేశం పరువు తీస్తున్నారంటూ మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' వేదికను యూత్ కాంగ్రెస్ సభ్యులు తమ రాజకీయ ప్రదర్శనలకు వేదికగా మార్చుకోవడం అత్యంత విచారకరం అన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దేశాల

2లో..

# లడ్డూ నెయ్యి కల్తీ దోషులను కఠినంగా శిక్షిస్తాం

- అక్రమాల నుంచి తప్పించుకోడానికే హెరిటేజ్ పై వైసీపీ నిందలు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైసీపీ బూతుల పార్టీనేనని విమర్శ
- రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యతలో ప్రజలు కలిసిరావాలని పిలుపు
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయిమయం చేసిందని ఆరోపణ



అమరావతి (ప్రశ్న న్యూస్) గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ మహా పాపానికి పాల్పడిన నిందితులను నడిరోడ్డుపై నిలబెట్టి శిక్షిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. వారి కల్తీ అక్రమాల నుంచి తప్పించుకోవడానికే ఇప్పుడు హెరిటేజ్ సంస్థపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 2024కు ముందు తిరుమల దర్శనానికి వెళ్లిన ప్రతి భక్తుడికి లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గిపోయిన విషయం అనుభవంలోకి వచ్చిందన్నారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదని, కానీ గత పాలకులు దాన్ని అపవిత్రం

2లో..

# ఏపీ మద్యం స్కాంలో బిగ్ టర్న్

## - ఏ2 వాసుదేవరెడ్డి అరెస్ట్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన సుమారు 3,500 కోట్ల మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండి వాసుదేవరెడ్డిని సిట్ అరెస్టు చేసింది. బేవరేజెస్ కార్పొరేషన్ ఎండిగా ఉన్న సమయంలో వాసుదేవరెడ్డి, మద్యం టెండర్లు, ధరల నిర్ణయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని సిట్ నిర్ధారించింది. ముఖ్యంగా అటోమేటెడ్ సప్లై సిస్టమ్‌ను రద్దు చేసి, మ్యాన్యువల్ విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా తమకు నచ్చిన కంపెనీలకు ఆర్డర్లు ఇచ్చేలా చక్రం తిప్పారు. పాపులర్ బ్రాండ్లను పక్కన పెట్టి, నాసిరకం బ్రాండ్లను ప్రోత్సహించడం ద్వారా భారీగా కమీషన్లు వసూలు చేశారని సిట్ గుర్తించింది.

### అప్రూవర్‌గా మారేందుకు వాసుదేవరెడ్డి ప్రయత్నం

విచారణ సమయంలో వాసుదేవరెడ్డి అప్రూవర్‌గా మారి, ఈ



కుంభకోణం వెనుక ఉన్న అసలు సూత్రధారుల పేర్లను వెల్లడించేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. అయితే, ఆయన ఇచ్చిన సమాచారంలో కొన్ని కీలక విషయాలను దాచిపెట్టడం, అలాగే

2లో..

# వైద్యుడి నిర్లక్ష్యం.. ఆరు నెలల పసికందు మృతి

- ప్రాణం తీసిన ఎక్స్‌పైర్డ్ ఇంజెక్షన్!
- ఆసుపత్రిపై బంధువుల ఆగ్రహం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వైద్య అంటే ప్రాణాలు కాపాడేది అని నమ్మి వెళ్లిన ఆ తల్లిదండ్రులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కేవలం సాధారణ జ్వరంతో ఆసుపత్రికి వెళ్లిన ఆరు నెలల పసికందు, వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా విగతజీవిగా మారిన ఘటన హైదరాబాద్‌లో చోటు చేసుకుంది. క్రేయాన్స్ ఆసుపత్రిలో జరిగిన ఈ విషాద ఘటనలో వైద్యుల పనితీరుపై, కాలం చెల్లిన మందుల వినియోగంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### సాధారణ జ్వరమే శాపమైంది

ఆరు నెలల పసిబాబుకి జ్వరం రావడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, మెరుగైన వైద్యం అందుతోందని

2లో..

# దేశంలో 32 ఫేక్ యూనివర్సిటీలు

- లిస్ట్ విడుదల చేసిన యూజీసీ
- ఢిల్లీలో 12, ఆంధ్రప్రదేశ్‌లో 2 వర్సిటీలు




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో ఉన్న ఫేక్ యూనివర్సిటీలకు సంబంధించి కేంద్ర విద్యాశాఖ పరిధిలోని యూనివర్సిటీస్ గ్రాంట్స్ కమిషన్ ( యూజీసీ ) కీలక ప్రకటన చేసింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 32 విశ్వవిద్యాలయాలు నకిలీవని యూజీసీ ప్రకటించింది. ఈ ఫేక్ యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలకు ఎలాంటి చట్టబద్ధత ఉండదని స్పష్టం చేసింది. ఉద్యోగాలకు లేదా ఉన్నత చదువులకు ఈ విశ్వవిద్యాలయాలు జారీ చేసే ధృవపత్రాలు పనికిరావని తేల్చి చెప్పింది. విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందడానికి ముందే ఆయా సంస్థల గుర్తింపును విద్యార్థులు తనిఖీ చేసుకోవాలని కీలక సూచనలు జారీ చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో అత్యధికంగా 12 నకిలీ విశ్వవిద్యాలయాలు ఉన్నాయని యూజీసీ వెల్లడించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లో 4 ఫేక్ యూనివర్సిటీలు ఉన్నట్లు గుర్తించింది. యూజీసీ చట్టంలోని సెక్షన్ 2(ఎఫ్), 3 ప్రకారం కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు లేని ఈ సంస్థలు డిగ్రీలు జారీ చేసే అధికారం కలిగి లేవని తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో తనిఖీలు చేపట్టి తగిన అర్హతలు ఉంటే అనుమతులు ఇవ్వడం లేకపోతే నిరాకరించడం బ్లాక్ లిస్టులో పెట్టడం వంటివి చేస్తుంది. ప్రతీ సంవత్సరం అలా

2లో..

# హైదరాబాద్‌లో భారీ ఉగ్రకుట్ర

## - చంచల్‌గూడ జైలు ములాఖత్ నుంచి ప్లాన్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఉగ్రవాద దాడులకు కుట్ర చేస్తున్నారన్న ఆరోపణలతో మరోసారి హైదరాబాద్‌లో తీవ్ర కలకలం రేపింది. హైదరాబాద్ నగరంలో భారీ విధ్వంసానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం అందడంతో

2లో..



# ఏఐసీసీ అంటే 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్'

- ఏఐసీసీకి కొత్త అర్థం చెప్పిన బండి సంజయ్
- కాంగ్రెస్ ఒక కుటుంబం నడిపే మోసపూరిత కంపెనీ అని విమర్శ
- నటన నేర్చుకున్నాకే సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చారని ఆరోపణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఐసీసీ అంటే 'ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ' కాదని, 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్' అని ఆయన కొత్త నిర్వచనం ఇచ్చారు. ఢిల్లీ నుంచి తెలంగాణ వరకు కాంగ్రెస్ నేతలకు ప్రజలకు సేవ చేయడంపై కాకుండా, నటించడంపైనే శిక్షణ ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇచ్చిన 420 హామీలను అమలు చేసినట్లు, తీవ్రమైన భావోద్వేగంతో ఉన్నట్లు కాంగ్రెస్ నాయకులు నటిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న డీసీసీ శిక్షణా తరగతులు పాలనపై సమీక్షల్లా

2లో..



# కాంగ్రెస్‌లో మెరిట్ లిస్టే ఉంటుంది

విభాగాల నేతలకు కార్పొరేషన్ పదవుల్లో అవకాశం కల్పించామని స్పష్టం చేశారు.

### కుట్రలను తిప్పికొట్టాలి.. మెరిట్ కోటాకే ప్రాధాన్యం

రాజ్యాంగాన్ని మార్చేందుకు జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ శిక్షణా తరగతులను అధ్యక్షులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఏ కోటా ఉండదని, కేవలం మెరిట్ కోటా మాత్రమే ఉంటుందని, పైరవీలకు తావులేకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో 100 ఏళ్ల తర్వాత కులగణన చేపట్టామని, ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని, సర్పంచ్ ఎన్నికల్లో 49.83 శాతం బీసీలు, మున్సిపల్ ఎన్నికల్లో 63 శాతం ఓబీసీలు ఎన్నికవ్వడం కాంగ్రెస్ సాధించిన సామాజిక విజయమని ఆయన వివరించారు.

### రెండు రాష్ట్రాల అభివృద్ధి - కాంగ్రెస్ లక్ష్యం

వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ విశ్వాసాన్ని దెబ్బతీయకుండా బాధ్యతగా మెలగాలని రేవంత్ రెడ్డి హితవు పలికారు. తాను ఏనాడూ పైరవీలు చేయలేదని, 16 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి వరకు కాంగ్రెస్ తనకు అన్ని అవకాశాలు ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయినా, రెండు చోట్లా కాంగ్రెస్ బలోపేతం కావాలని, రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్షని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఏఐపై ప్రపంచ ఏకాభిప్రాయం

ఒకే కుటుంబం) అనే భావనతో, అన్ని దేశాలు తమ పౌరుల ప్రయోజనాల కోసం ఏఐని అభివృద్ధి చేసి, వినియోగించుకునేలా వనరులను అందుబాటులోకి తీసుకురావాల్సిన ప్రాముఖ్యతను ఈ తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడం, అన్ని భాగస్వామ్య పక్షాలను కలుపుకొనిపోవడం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం, విశ్వసనీయమైన ఫ్రేమ్‌వర్క్‌ల ద్వారా ఏఐ పురోగతిని ప్రోత్సహించడం వంటి అంశాలకు ఇందులో ప్రాధాన్యత ఇచ్చారు.

**ఈ డిక్లరేషన్ ఏడు కీలక స్తంభాల ఆధారంగా రూపొందింది.**

1. ఏఐ వనరుల ప్రజాస్వామ్యీకరణ
2. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు
3. సురక్షితమైన, విశ్వసనీయమైన ఏఐ
4. శాస్త్రీయ ప్రగతికి ఏఐ
5. సామాజిక సాధికారతకు ఏఐ లభ్యత
6. మానవ వనరుల అభివృద్ధి
7. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన ఏఐ వ్యవస్థలు

"ఏఐని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలంటే పటిష్టమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, అందరికీ అందుబాటులో ఉండే అర్థవంతమైన కనెక్టివిటీ అత్యంత అవసరం" అని ఈ డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఓపెన్ సోర్స్, ఇంధన సామర్థ్యం గల ఏఐ మౌలిక సదుపాయాల అవసరాన్ని కూడా ఇది హైలైట్ చేసింది. 'చార్టర్ ఫర్ ది డెమొక్రాటిక్ డిఫ్యూజన్ ఆఫ్ ఏఐ' అనే స్వచ్ఛంద, నిర్బంధం లేని ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇది జాతీయ చట్టాలను గౌరవిస్తూనే, ఏఐ వనరులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి, స్థానిక ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. శాస్త్రీయ పరిశోధన, అభివృద్ధి, పాలన, ప్రభుత్వ సేవల వంటి రంగాల్లో ఏఐ పాత్రను విస్తరించాలని డిక్లరేషన్ పిలుపునిచ్చింది. సురక్షితమైన, నమ్మకమైన ఏఐ వ్యవస్థలను నిర్మించడం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరిగి, దాని పూర్తి ప్రయోజనాలను పొందగలమని పేర్కొంది. ఈ సమ్మిట్ ద్వారా ఏర్పడిన ఏకాభిప్రాయం, భవిష్యత్తులో ఏఐని మానవాళి ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవడానికి అవసరమైన అంతర్జాతీయ సహకారానికి మార్గం సుగమం చేస్తుందని సభ్య దేశాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# లడ్డూ నెయ్యి కల్తీ దోషులను కఠినంగా శిక్షిస్తాం

చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. "వారు కొనుగోలు చేసిన నెయ్యి నమూనాలను గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకు (ఎన్డీడీబీ) పరీక్షల నిమిత్తం పంపిస్తే, అది అసలు నెయ్యే కాదని, అందులో జంతువుల కొవ్వు కలిసిందని ల్యాబ్ నివేదిక ఇచ్చింది. దీనిపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సెట్) సైతం తన నివేదికలో కీలక విషయాలను వెల్లడించింది. సరఫరా చేసింది నెయ్యి కాదని, కేవలం రసాయనాలతో తయారు చేసినట్లు తేల్చింది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ తప్పును తాము బయటపెడుతుంటే, దొంగే దొంగా అని అరిచినట్లుగా తిరిగి ప్రభుత్వంపైనే బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు.

### నాటకాల రాయుళ్లది రోజుకో వేషం

వివేకానంద రెడ్డి హత్య ఘటనను ప్రస్తావిస్తూ ఆ 'నాటకాల రాయుడు' రోజుకో వేషం వేశాడని, చివరకు తన చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేలా నాటకాలు రక్తి కట్టించాడని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి విమర్శించారు. అలాంటి వారే ఇప్పుడు తిరుమల నెయ్యి విషయంలోనూ అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. మసీదు, చర్చి, దేవాలయం ఏదైనా వాటి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించామని తెలిపారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు వెంకటేశ్వర స్వామి ఫొటోలను చెప్పులతో పట్టుకుని, సభలో రాజకీయం చేసి, ఆ తర్వాత ఫొటోలను అక్కడే పడేసి వెళ్లారని, వారికెందుకు ఇంత అహంకారమని ప్రశ్నించారు.

### అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అది బూతుల పార్టీనే

వైసీపీ నేతల భాషపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గతంలో అసెంబ్లీలో నా భార్యపై అత్యంత నీచంగా మాట్లాడి వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఆ పార్టీ బూతులు మాట్లాడటం మాత్రం మానలేదు. ఆబోతుల మాదిరిగా తయారై రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. వారితో తిట్టించుకోవడానికే మనం రాజకీయం చేస్తున్నామా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు, రౌడీ రాజకీయాలు చేస్తున్నారని, పరామర్శల పేరుతో వెళ్లి అమాయకులను తమ కార్ల కింద తొక్కించి చంపుతారని, కానీ వారిని పరామర్శించరని విమర్శించారు.

### రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేశారని, పరిశ్రమలను తరిమికొట్టి ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకాన్ని పోగొట్టారని చంద్రబాబు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయాన్ని సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమైందని తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారని, తమ ప్రభుత్వంలో మత్తు పదార్థాలు సేవించి ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందనే భయంతోనే మదనపల్లి అత్యాచార కేసులో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. శాంతిభద్రతలకే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. చెడును నిరాకరించే శక్తి ప్రజల్లో వచ్చినప్పుడే రాజకీయ ప్రక్షాళన సాధ్యమవుతుందని, రాష్ట్రాన్ని కాపాడుకునే ఈ బృహత్కార్యంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ వేదికలపై భారత్ పరువు తీయొద్దు



దృష్టిని ఆకర్షిస్తున్న అతిపెద్ద గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌ను కాంగ్రెస్ నేతలు తమ నిరసనల కోసం ఉపయోగించడం వల్ల, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ట మసకబారే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజమే అయినప్పటికీ, ఎక్కడ, ఎలా నిరసన తెలపాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని హితవు పలికారు. రాజకీయ అసమ్మతిని వ్యక్తం చేయడానికి సమయం, సందర్భం ఉంటాయని, అంతర్జాతీయ సదస్సులు ఖచ్చితంగా అందుకు సరైన వేదికలు కావని కేటీఆర్ పేర్కొన్నారు. అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే, అదే సదస్సులో తమ సొంత పార్టీకి చెందిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఈ నిరసన చేపట్టారు. ఇలాంటి చర్యలు అభివృద్ధి లక్ష్యాలను పక్కదారి పట్టించడమే కాకుండా, దేశ గౌరవానికి విఘాతం కలిగిస్తాయని కేటీఆర్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

మహేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీజేపీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి బయలుదేరారు. కాంగ్రెస్ నాయకులు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు చేరుకోవడంతో అక్కడ అప్పటికే వేచి ఉన్న బీజేపీ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణ హింసాత్మక రూపం దాల్చింది. ఆగ్రహంతో ఊగిపోయిన బీజేపీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి ప్రయాణిస్తున్న కారుపై దాడికి దిగారు. కారు అద్దాలను ధ్వంసం చేయడమే కాకుండా, ఉద్రేకంతో కారును అమాంతం బోల్తా పడేయడం కలకలం రేపింది. ఈ అనూహ్య ఘటనతో అక్కడ ఒక్కసారిగా భీతావహ వాతావరణం నెలకొంది. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. చర్చకు వెళ్లకుండా ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డిని ఆయన నివాసంలోనే హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన బయటకు రాకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధికార పక్షం అండతోనే పోలీసులు తనను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఘర్షణలు జరగకుండా పట్టణంలోని పలువురు ముఖ్యమైన బీజేపీ మరియు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఉదయం నుంచే నేతల ఇళ్ల వద్ద నిఘా పెంచారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టడంతో పాటు, అనుమానితులను పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ అరెస్టులతో రాజకీయ శ్రేణుల్లో తీవ్ర అసహనం వ్యక్తమైంది. చర్చా వేదికగా ప్రకటించిన శిశు మందిర్ పాఠశాల పరిసర ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అక్కడ భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి, అపరిచిత వ్యక్తులు ఎవరినీ అటువైపు వెళ్లకుండా కట్టుదిట్టం చేశారు. వందలాది మంది పోలీసుల మోహరింపుతో ఆ ప్రాంతం కర్ఫ్యూను తలపించింది. మీడియా ప్రతినిధులను కూడా పరిమితంగానే అనుమతించారు. చర్చా వేదిక నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ ప్రదర్శనగా బీజేపీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వైపు వెళ్లడానికి ప్రయత్నించాయి. ఈ క్రమంలో రెండు పార్టీల కార్యకర్తలు ముఖాముఖి ఎదురుపడటంతో వాగ్వాదం మొదలై, అది కాస్తా తీవ్ర స్థాయి దాడులకు దారితీసింది. పరస్పరం రాళ్లు రువ్వుకోవడంతో ఆ ప్రాంతమంతా భయాందోళనలు నెలకొన్నాయి. ఈ గందరగోళంలో కాంగ్రెస్ నాయకుడికి చెందిన కారును బీజేపీ కార్యకర్తలు లక్ష్యంగా చేసుకున్నారు. పరిస్థితి పూర్తిగా అదుపు తప్పుతుండటంతో పోలీసులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కారు బోల్తా పడిన ఘటన తర్వాత మరింత ఘర్షణ జరగకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు ఇరు వర్గాలను చెదరగొట్టి, క్యాంప్ ఆఫీస్ పరిసరాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కామారెడ్డిలో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉంది. బహిరంగ చర్చ పేరుతో మొదలైన ఈ వివాదం భౌతిక దాడుల వరకు వెళ్లడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు హౌస్ అరెస్టులు, మరోవైపు రోడ్లపై దాడులతో జిల్లా కేంద్రం స్తంభించిపోయింది. గొడవకు కారణమైన ప్రధాన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రస్తుతం క్యాంప్ ఆఫీస్ పరిసరాల్లో 144 సెక్షన్ తరహా ఆంక్షలు అమలు చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో భారీ ఉగ్రకుట్ర

పోలీసులు అప్రమత్తం అయ్యారు. చంచల్‌గూడ జైలు ములాఖత్ నుంచి ఈ ఉగ్ర కుట్రకు ప్రణాళికలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో హైదరాబాద్‌లో ఉగ్రకుట్రకు ప్లాన్ జరుగుతున్నట్లు నిఘా వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. చంచల్‌గూడ జైలు నుంచే ఈ ఉగ్రకుట్రకు ప్లాన్ చేస్న్?న్నట్లు అనుమానిస్తున్నారు. జైలు నుంచే ఉగ్ర కుట్రకు ప్రణాళికలు సాగినట్లు అనుమానాలు వస్తున్నాయి. మరోవైపు వరుసగా పేలుళ్ల జరిపేందుకు కుట్ర చేస్తారన్న ఆరోపణల కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు పటిష్ఠ నిఘా పెట్టారు. మరీ ముఖ్యంగా మూసారాంబాగ్, మలక్‌పేట్, సైదాబాద్ ప్రాంతాలు ప్రస్తుతం పోలీసుల కంట్రోల్‌లో ఉన్నాయి. పాకిస్తాన్ అడ్డాగా పనిచేసే లష్కరే తోయిబా అనే ఉగ్రసంస్థకు చెందిన ఉగ్రవాది, చంచల్‌గూడ జైలు నుంచి ఈ ఉగ్రకుట్ర చేసినట్లు ఆరోపణలు రావడంతో అలర్ట్ అయ్యారు.

### టార్గెట్ ఏరియాలు

ఉగ్రవాదుల కదలికలు, పాత నేరస్తుల రికార్డులు పరిశీలించిన నిఘా అధికారులు నగరంలోని మూసారంబాగ్, సైదాబాద్, మలక్‌పేట్ ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

### నగరంలో పోలీసులు అలర్ట్

చంచల్ గూడ జైలు ములాఖత్ సమయంలో ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నారన్న సమాచారంతో నగర పోలీసులు, కౌంటర్ ఇంటెలిజెన్స్ వర్గాలు అప్రమత్తమయ్యాయి. జైలులో ములాఖత్ కోసం వస్తున్న వ్యక్తుల వివరాలను, వారి గత చరిత్రను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించడంతో పాటు, సిసిటివి ఫుటేజీలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నగర వాసులు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశాలు ఉన్నాయని ఇంటెలిజెన్స్ వర్గాలు ఇప్పటికే హెచ్చరించిన వేళ హైదరాబాద్‌లో కూడా అలాంటి దాడుల హెచ్చరికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ వద్ద ఆలయాల్లో పేలుళ్ల జరిపేందుకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాలు హెచ్చరించాయి. భారీ ఎత్తున ఐఈడీ పేలుళ్లకు ప్రయత్నాలు ఉగ్రవాదులు చేస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులను నిఘా వర్గాలు హెచ్చరించాయి.

# మూగ, చెవుడు చిన్నారికి రూ 7 లక్షల సాయం

**విజయవాడ** మనీ అందరికీ ఉంటుంది.. కానీ ఆపన్న హస్తం అందించే మనస్సు మాత్రం కొంతమందికే ఉంటుంది. అటువంటి వారిలో పవర్ మెక్ ప్రాజెక్టు సంస్థ అధినేతలు సజ్జా లక్ష్మీ, కిషోర్ ముందు వరుసలో ఉంటారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారా చేయూతను ఇచ్చిన వారు.. తాజాగా చెవుడు, మూగ తో బాధ పడుతున్న ఓచిన్నారి కి వినిపించేలా, మాటలు తెప్పించేందుకు తమ వంతు బాధ్యతగా 7లక్షల రూపాయలను సాయం అందించారు. విజయవాడ మాచవరం పోలీస్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న దిలీప్ కుమార్ కు పాప, బాబు. ఇద్దరికీ వినికిడి లోపం కారణంగా మాటలు కూడా రాలేదు. తనకు ఉన్న ఆస్తిని అమ్మి అప్పటికే పాపకు ఆపరేషన్ చేయించాడు. బాబుకు కూడా అదే కష్టం రావడంతో.. తల్లిడిల్లిపోయాడు. చికిత్స కోసం తోటి పోలీసులు కొంతవరకు సాయం అందించారు. అయితే ఆపరేషన్ కు 16లక్షలు అవసరం కావడంతో దాతల సాయం కోసం విజ్ఞప్తి చేశారు. ఈ విషయం తెలుసుకున్న విజయవాడ సెంట్రల్ ఏసీపీ దామోదర్ వెంటనే స్పందించారు. పవర్ మెక్ ప్రాజెక్టు సంస్థ అధినేతలు సజ్జా లక్ష్మీ, కిషోర్ లను కలిసి దిలీప్ కు వచ్చిన కష్టం గురించి వివరించారు. ఆ బాబు కి అవసరమైన ఆపరేషన్ కు సాయం అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన వారు ఆ బాబు కి ఆపరేషన్ చేయించేందుకు ఏడు లక్షల రూపాయలు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. మాట ఇవ్వడమే కాకుండా నేడు శనివారం ఏసీపీ దామోదర్ సమక్షంలో దిలీప్ కుటుంబ సభ్యులకు సజ్జా లక్ష్మీ ఏడు లక్షల రూపాయల చెక్ ను అందచేశారు. ఏసీపీ గారి ద్వారా తన కష్టం తెలుసుకుని ఏడు లక్షల రూపాయల సాయం అందించిన సజ్జా లక్ష్మీ, కిషోర్ లకు దిలీప్ కృతజ్ఞతలుతెలిపారు. ఏసీపీ దామోదర్ మాట్లాడుతూ పవర్ మెక్ ప్రాజెక్ట్ సంస్థ ద్వారా కిషోర్, లక్ష్మీ లు చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అనేక మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారని, దిలీప్ పరిస్థితి తెలుసుకుని వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటగా రవీంద్రారెడ్డి నియామకం

**కొత్తపల్లి:**వైసీపీ పార్టీ అధ్యక్షులు ఎబ జగన్మోహనరెడ్డి అదేశాల ప్రకారం రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ గారు శ్రీ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గారి, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త గారి ఆశీస్సులతోనంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం కొక్కెరంచ గ్రామము నకు చెందిన రవీంద్రారెడ్డిని వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదలచేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి ఎబ జగన్మోహనరెడ్డి ఎందుకు సహకరించిన యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ధార సుధీర్ కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ బలోపేతానికి కృషితో అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్తానని అయన తెలిపారు.

# హెరిటేజ్ సంస్థ పై వైకాపా ఆరోపణలు సరికావు

**బద్వేలు** హెరిటేజ్ ఫుడ్స్ సంస్థను లక్ష్యంగా చేసుకుని సాక్షి మీడియా వైసీపీ వర్గాలు చేస్తున్న ఆరోపణలు సరైనవి కాదని అందుకే వారు చేస్తున్న దుష్ప్రచారంపై హెరిటేజ్ సంస్థ ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా వేసిందని డీసీసీబీ చైర్మన్‌మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం బద్వేల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు, సంబంధిత ప్రచారాన్ని ఫేక్ ప్రచారం అని గుర్తించినట్లు పేర్కొన్నారు.

దీనికి సంబంధించిన వార్తలు, సోషల్ మీడియా పోస్టుల లింకులను 24 గంటల్లోగా తొలగించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఒక ప్రముఖ సంస్థపై ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని అన్నారు. వైసీపీ నేతలు హెరిటేజ్ ఫుడ్స్ పేరును ఉపయోగించి రాజకీయ లాభం కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం భావ్యం కాదని విమర్శించారు.సంస్థ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం బాధాకరమని, ఇలాంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కోర్టు ఆదేశాలను గౌరవించి వెంటనే సంబంధిత వార్తలు, పోస్టులు తొలగించాలని ఆయన కోరారు.

# ఏపీ మద్యం స్కాంలో బిగ్ టర్న్

సహ నిందితులు ఆయన బెయిల్‌ను వ్యతిరేకించడంతో పరిస్థితి తారుమారైంది. సిట్ సేకరించిన డాక్యుమెంటరీ ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలు ఆయన ప్రమేయాన్ని బలపరుస్తుండటంతో, ఇక ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారించడమే సరైన మార్గమని అధికారులు భావించి అరెస్ట్ చేశారు. వాసుదేవరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు, ఆయనను విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచనున్నారు.

### అప్రూవర్ గా మారేందుకు అంగీకరించని సీబీఐ కోర్టు

మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులుగా ఉన్న వాసుదేవరెడ్డి (ఏ2), సత్యప్రసాద్ (ఏ3) తాము చేసిన అక్రమాల్లోని గుట్టు విప్పేందుకు, శిక్ష నుంచి తప్పించుకునేందుకు అప్రూవర్లు గా మారేందుకు గతంలో ఏసీబీ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. తమకు క్షమాభిక్ష ప్రసాదిస్తే ఈ స్కామ్ వెనుక ఉన్న అసలు సూత్రధారులు, రాజకీయ పెద్దల వివరాలను వెల్లడిస్తామని వారు ప్రతిపాదించారు. అయితే, ఏసీబీ కోర్టు ఈ విన్నపాన్ని తోసిపుచ్చుతూ, వీరు కుంభకోణానికి తల వంటి వారని, ప్రధాన పాత్రధారులైన వీరికి ముందస్తు బెయిల్ ఇవ్వడం, అప్రూవర్లుగా మార్చడం వల్ల విచారణ ప్రభావితం అవుతుందని స్పష్టం చేసింది. బెయిల్ ఇస్తేనే అప్రూవర్లుగా మారుతామని వారు కోర్టుతో బేరసారాలు ఆడుతున్నట్లు కనిపిస్తోందని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారి విజ్ఞప్తిని తిరస్కరించింది.

### హైకోర్టులో వీరికి ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని పిటిషన్ దాఖలు చేసిన చెవిరెడ్డి

ఈ కేసులో మరో కీలక మలుపు ఏమిటంటే, సహ నిందితుడైన వైఎస్ఆర్సీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వీరికి బెయిల్ ఇవ్వొద్దని కోర్టులో పిటిషన్ వేశారు. వారు అప్రూవర్లుగా మారి తమ తప్పులను ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, ప్రధాన పాత్రధారులైన వీరికి బెయిల్ ఇవ్వకూడదని వాదించారు.

# వైద్యుడి నిర్లక్ష్యం.. ఆరు నెలల పసికందు మృతి

ఆశించిన క్రేయాన్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పసికందును పరీక్షించిన డాక్టర్ జ్వరం తగ్గడానికి ఇంజెక్షన్ ఇవ్వాలని సూచించారు. అయితే ఆ సమయంలో డాక్టర్ కనీస జాగ్రత్తలు పాటించకుండా, ఎక్స్‌పైరీ డేట్ ముగిసిన ఇంజెక్షన్‌ను బాబుకు ఇచ్చారు. అత్యంత దారుణమైన విషయం ఏంటంటే, ఆ ఇంజెక్షన్ ఈ ఏడాది జనవరిలోనే గడువు ముగిసిపోయింది. గడువు ముగిసిన మందులు ప్రాణాంతకమని తెలిసి కూడా బాధ్యతాయుతమైన వైద్య వృత్తిలో ఉండి అజాగ్రత్తగా వ్యవహరించడం పట్ల బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు.

### అత్యవసర మందు వికటించింది

కేవలం ఎక్స్‌పైరీ డేట్ మాత్రమే కాకుండా చికిత్స విధానంలో కూడా భారీ లోపం జరిగినట్టు తెలుస్తోంది. సాధారణ జ్వరంతో వెళ్లిన బాబుకి సాధారణ పరిస్థితుల్లో ఇవ్వాల్సిన మందులకు బదులుగా హార్ట్ ఫంక్షనింగ్ ఆగిపోయినప్పుడు అత్యవసరంగా ఇచ్చే ఐవీ ఇంజెక్షన్‌ను డాక్ట్ ఇచ్చారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని బట్టి కాకుండా, అత్యవసర సమయాల్లో వాడే శక్తివంతమైన ఇంజెక్షన్‌ను వాడటంతో బాబు శరీరం ఆ మందును తట్టుకోలేకపోయింది. ఇంజెక్షన్ ఇచ్చిన కొన్ని నిమిషాల్లోనే పసికందు రంగు మారిపోయింది. ఆసుపత్రిలో బాబు పరిస్థితి విషమించి మృతి చెందినట్టు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### శోక సంద్రంలో కుటుంబం

ఈ బాబు మరణం ఆ కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. ఇద్దరు ఆడపిల్లల తర్వాత పుట్టిన బాబు కావడంతో, ఆ తల్లిదండ్రులు ఎన్నో మొక్కులు మొక్కుకున్నారని, కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పిల్లాడిని అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారని వారు రోధిస్తున్నారు. మా బాబు కావాలని దేవుళ్లను వేడుకున్నాం, కానీ డాక్టర్ల నిర్లక్ష్యం మాకు పుత్రశోకాన్ని మిగిల్చింది" అన్ని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆందోళనతో పోలీసుల జోక్యం

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే బాబు మృతి చెందాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు క్రేయాన్స్ ఆసుపత్రి వద్ద భారీ ఆందోళనకు దిగారు. ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు ఆసుపత్రిలోని ఫార్మసీని ధ్వంసం చేయడమే కాకుండా, వైద్యులపై కూడా దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల ఫిర్యాదు మేరకు వైద్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎక్స్‌పైరీ డేట్ ఉన్న మందులు ఎలా అందుబాటులో ఉన్నాయి, సాధారణ జ్వరానికి అత్యవసర ఇంజెక్షన్ ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

# దేశంలో 32 ఫేక్ యూనివర్సిటీలు

అర్హత లేని యూనివర్సిటీలను గుర్తించి నోటీసులు జారీ చేస్తుంది.

### ఫిబ్రవరి 2026 నాటికి రాష్ట్రాల వారీగా నకిలీ విశ్వవిద్యాలయాల జాబితా

ఢిల్లీ 12, ఉత్తర్‌ప్రదేశ్ 4, ఆంధ్రప్రదేశ్ 2, కర్ణాటక 2, కేరళ 2, మహారాష్ట్ర 2, పుదుచ్చేరి 2, పశ్చిమ బెంగాల్ 2, అరుణాచల్ ప్రదేశ్ 1, హర్యానా 1, జార్ఖండ్ 1, రాజస్థాన్ 1 యూనివర్సిటీ ఉందని యూజీసీ వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో ఉన్న క్రీస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ విశాఖపట్నంలో ఉన్న బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియాలు ఫేక్ యూనివర్సిటీలు అని స్పష్టం చేసింది.

### ఢిల్లీలోని కొన్ని ముఖ్యమైన యూనివర్సిటీలు

యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ, వొకేషనల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆధ్యాత్మిక విశ్వవిద్యాలయం, కర్ణాటక బెంగళూరులోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ, కేరళలోని సెయింట్ జాన్స్ యూనివర్సిటీ, మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని రాజా అరబిక్ యూనివర్సిటీ, ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని గాంధీ హిందీ విద్యాపీఠ్, ఉత్తర్‌ప్రదేశ్ అలీఘర్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఓపెన్ యూనివర్సిటీ.

# ఏఐసీసీ అంటే 'యాక్టింగ్ ఈజ్ కాంగ్రెస్ కల్చర్'

కాకుండా, నటన నేర్పే వర్క్‌షాప్‌ల వలే ఉన్నాయని బండి సంజయ్ విమర్శించారు. నిజంగా ప్రజలకు సేవ చేసి ఉంటే ఈ రిహార్సల్స్ అవసరం ఉండేది కాదని, మార్పును ప్రజలే నేరుగా గమనించేవారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్క్రిప్ట్ ఎప్పుడూ ఒకేలా ఉంటుందని, అందులో గాంధీ కుటుంబమే హీరో అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఒకే కుటుంబం యాజమాన్యంలో నడిచే షెల్ కంపెనీగా మారిపోయిందని ఆయన ఆరోపించారు. త్యాగాల గురించి మాట్లాడే ఈ మోసపూరిత కంపెనీ, నిజాయతీ గురించి దొంగలు నీతులు చెప్పినట్లుగా ఉందని అన్నారు. ఆ పార్టీ యజమానులు అవినీతి కేసులు, చట్టపరమైన విచారణలను ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో కాంగ్రెస్, గాంధీ కుటుంబంపై భిన్నంగా మాట్లాడారని, కానీ కాంగ్రెస్ యాక్టింగ్ క్లాసుల్లో చేరిన తర్వాత ఆయన కూడా మాట మార్చారని సంజయ్ విమర్శించారు. ఇప్పుడు గాంధీ కుటుంబమే త్యాగాలు చేసిందంటూ పాత పాటే పాడుతున్నారని అన్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి, న్యాయవ్యవస్థను బలహీనపరిచిన కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు. లక్షలాది మంది భారతీయుల త్యాగాలను విస్మరించి, స్వాతంత్ర్య పోరాటానికి ఒకే కుటుంబం రాయల్టీ క్లెయిమ్ చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాలు ఏటీఎం యంత్రాల్లా కనిపిస్తాయని, కానీ బీజేపీకి మాత్రం అవి అభివృద్ధి యంత్రాలుగా కనిపిస్తాయని బండి సంజయ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే నిబద్ధతతో పాలన సాగుతోందని తెలిపారు. అందరి కోసం అభివృద్ధి, ఎవరికీ బుజ్జగింపులు ఉండవన్నదే తమ విధానమని ఆయన స్పష్టం చేశారు.

# హాలహర్విలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**నందవరం** మండల పరిధిలో గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దామని ఎంపీడీవో పుల్లయ్య పేర్కొన్నారు.మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా గ్రామంలో ఈ కార్యక్రమం పై అధికారులు,ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ నిర్వహించి,విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారని ఇకపై ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంటి నుండి వంద శాతం చెత్త సేకరణ చేయాలన్నారు.దానిలో తడి చెత్త,పొడి చెత్త వేరే చేయాలని చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యంగా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత కావాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సందీప్,పంచాయతీ కార్యదర్శి సుజాత,ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, టీడీపి నాయకులు ప్రభుదాసు,మ్మప్ప,సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు,పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్‌లో కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

- పాస్ మార్కులు వచ్చాయి - ఫస్ట్ క్లాస్ కోసం పని చేయాలి
- ప్రజా ఆశయాల సాధనకు నూతన పాలకవర్గం సిద్ధంగా ఉండాలి
- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- మున్సిపల్ ఛైర్మన్ గా : పుల్కం రాజు, వైస్ ఛైర్మన్ గా : నరాల శేఖర్ బాధ్యతలు స్వీకరణ





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో నూతన మున్సిపల్ పాలకవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించింది. మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు.కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలునూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, ప్రజల సమస్యల పరిష్కారం ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేలా ఆశీర్వదించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజలు మనకు పాస్ మార్కులు ఇచ్చారు... ఇక ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చేలా పనిచేయాలి" అని పేర్కొన్నారు.రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేగంగా విస్తరిస్తున్న వేములవాడ పట్టణంలో సకల వసతులు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు.

గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి కొందరికి కనిపించడం లేదని, వార్డువారీ అభివృద్ధి ద్వారా అందరికీ కనిపించేలా పనులు చేయాలని సూచించారు.

### ఆరు గ్యారంటీల అమలు -- అభివృద్ధి దిశగా అడుగులు

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.

### స్థానిక అభివృద్ధి పనులపై ప్రస్తావన

కలికోట సూరమ్మ చెరువు, మల్రిపల్లి ప్రాజెక్ట్ పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. వేములవాడ నుంచి చందుర్తి--రుద్రంగి మీదుగా సిరికొండ వరకు 180 కోట్లతో 100 అడుగుల రహదారి పనులకు నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.హన్మాజీపేట నుంచి అజ్మరా తండా వరకు రూ.25 కోట్లతో రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు చెప్పారు."మన ప్రాంతంలో కక్షసాధింపు రాజకీయాలకు తావు లేదు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.నూతన పాలకవర్గం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి సాధించాలని సూచిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# కామారెడ్డికి వెళ్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని అడ్డుకున్న పోలీసులు

**ఏసీపీతో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వాగ్వాదం రోడ్డుపై బైఠాయింపు**

**పూడూరులో ఎంపీ ఈటెల రాజేందర్ హౌస్ అరెస్టు**



మేడ్చల్( ప్రశ్న న్యూస్) కామారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యే కాటుపల్లి వెంకటరమణారెడ్డిని పరామర్శించడానికి వెళ్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని మేడ్చల్ లో పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఏసీపీ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సి ఐ సత్యనారాయణ, డి ఐ కిరణ్ కుమార్ తదితరులు ఎమ్మెల్యే వాహనాన్ని గుర్తించి అడ్డుకున్నారు. కామారెడ్డి కి వెళ్లడానికి వీలులేదని హైదరాబాద్ వెళ్లిపోవాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సూచించారు. తాము కామారెడ్డి ఎమ్మెల్యే ను పరామర్శించడానికి వెళ్తున్నామని, దీనికి అడ్డుకోవడం ఏమిటని రాకేష్ రెడ్డి పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రెడ్డి కి, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి వాగ్వాదం జరిగింది.

ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ముందుకు వెళ్లడానికి పోలీసులు ససేమిరా అనడంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వాహనం దిగి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు వాహనాన్ని తెప్పించి అందులో బలవంతంగా ఎక్కించారు. హిందువుల పై దాడులు పెరిగాయి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో హిందువులపై దాడులు పెరిగాయని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. పోలీసులు ఆయనను వాహనంలో ఎక్కిస్తున్న సందర్భంగా తీవ్ర స్థాయిలో ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బాన్సువాడ, కామారెడ్డిలో హిందువులపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. అక్బరుద్దీన్ మాదిరిగా రేవంత్ ఉద్దీన్గా రేవంత్ రెడ్డి మతమార్పిడి చేసుకున్నారని విమర్శించారు. భవిష్యత్తులో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇదే పోలీసులు రేవంత్ రెడ్డిని లాక్కెళ్తారన్నారు.

### ఎంపీ ఈటెల రాజేందర్ హౌస్ అరెస్ట్

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పరామర్శించడానికి వెళ్లడానికి సిద్ధమైన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను పూడూరులోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఏసిపి ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పరామర్శకు కూడా వెళ్ళనీయకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో నియంత, అరాచక పాలనకు నిదర్శనమని తీవ్రస్థాయిలో విమర్శించారు.

# ప్రారంభమైన రాజీవ్ గాంధీ వాలీబాల్ టోర్నమెంట్

**టోర్నీని ప్రారంభించిన మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని గౌడవల్లి ఔటర్ రింగ్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది.ఈ వాలీబాల్ టోర్నమెంట్ ను ఈశ్వరచంద్ర ఫౌండేషన్ చైర్మన్ మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ ప్రారంభించారు. గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధి నుంచి 20 టీములు ఇందులో పాల్గొన్నాయి. రేపు మిగతా టీంలు మ్యాచులు ఆడుతాయని నిర్వాహకులు గరిసెల సురేందర్ ముదిరాజ్ తెలిపారు. ఇందులో గెలిచిన జట్లతో సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్ లు నిర్వహించి గెలిచిన జట్లకు బహుమతులు అందజేయడం జరుగుతుందని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ తెలిపారు . ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి , గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మేడ్చల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మురళి గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మరిలమ్మ, ఎ బ్లాక్ అధ్యక్షురాలు కోమలత గౌడవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్ వినోద్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేందర్, వీరస్వామి , తలారి వెంకటేష్ ముదిరాజ ,రాజు గౌడ్ , కిషన్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, దాసరి గణేష్ యాదవ్ , ఎల్ రవీందర్ గౌడ్ , సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి ప్రమోద్

**ఆళ్లగడ్డ** రంజాన్ మాసం రెండవ రోజు శుక్రవారం ఉపవాస దీక్షల విరమణ అనగా ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాత మసీదు జామియా మర్కస్ మస్జిద్ లో డిఎస్పి ప్రమోద్ ముస్లిం సోదరులతో కలిసి ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మతపెద్ద పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ మరియు ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి అమీర్ భాష కౌన్సిలర్ ఎస్ హుస్సేన్ భాష ఏఎన్ఆర్ చికెన్ సెంటర్ హుస్సేన్ భాష గౌస్ హజరత్ హకీం మహబూబ్ బాషా ఈనాడు సర్దార్ భాయ్ ట్రెజరర్ పండ్లమండి షర్బుద్దీన్ రెహమాన్ చాక్లెట్ భాష పాల్గొని డిఎస్పి కి సన్మానం చేసి ప్రార్థనలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాసపు శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం ఈ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలో దానధర్మాలు ఐదు పుట్ల నమాజులు ఖురాన్ చదవడం ప్రత్యేకత ప్రత్యేకత అన్నారు. ఆళ్లగడ్డలో అన్ని మతాలవారు హిందూ,ముస్లిమ్స్ మరియు క్రిస్టియన్స్ సోదరా భావంతో ఉండడం పండగ చేసుకోవడం చాలా సంతోషం అన్నారు ముస్లిం సోదరులందరూ స్నేహభావంతో సమాజ హితంతో మెలగాలని సూచించారు ఈ సందర్భంగా మత పెద్ద మహమ్మద్ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ రంజాన్ మాసం అల్లా ఇచ్చిన ఒక గొప్ప వరం ముస్లిం సోదరులకు అలాగే దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో ఉద్భవించడం జరిగిందన్నారు రంజాన్ మాసం లో ముస్లింలు ఉపవాసాలు వలన ఆత్మ శుద్ధి నియంత్రణ దైవచింతన క్రమశిక్షణ సేవాభావము తల్లిదండ్రుల యందు బంధువుల యందు మంచిగా మెలగడం భావాలు కలుగుతాయి అన్నారు.

## అహోబిలంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**అహోబిలం** 284 మద్యం సీసాలు స్వాధీనం, 8 మందిపై చర్యలు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.ఆళ్లగడ్డ డీఎస్పీ కే .ప్రమోద్ ,శనివారం తెల్లవారుజామున అహోబిలంలో ఆళ్లగడ్డ డిఎస్పి కే .ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని సుమారు 50 మంది సబ్ డివిజన్ అధికారులు మరియు సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (అయాూ) నిర్వహించబడింది.ఈ ఆపరేషన్‌లో మొత్తం 8 మంది వ్యక్తుల వద్ద నుండి 284 మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకున్నారు.

అదనంగా ముఖ్య ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రౌడీ షీటర్లు, నేర చరిత్ర గలవారు మరియు అనుమానితుల ఇళ్లలో కూడా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ ఆహోబిలం ఒక ప్రతిష్ఠాత్మక పుణ్యక్షేత్రం అని, ఇక్కడ అక్రమ మద్యం విక్రయాలు, నాటు సారా, రౌడీయిజం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు సహించబోమని తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో ఆళ్లగడ్డ రూరల్ సి ఐ బి.వి. రమణ, ఆళ్లగడ్డ రూరల్ ఎస్ ఐ వరప్రసాద్, ఉయ్యాలవాడ ఎస్ ఐ రామిరెడ్డి, చాగలమరి ఎస్ ఐ రాజారెడ్డి,ఆళ్లగడ్డ టౌన్ ఎస్ ఐ పీరయ్య, రుద్రవరం ఎస్ ఐ జయప్ప తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం తరలించవద్దంటూ గోరిజవోలు పాలెం గ్రామస్థుల నిరసన

**గుంటూరు** ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలం గోరిజవోలుగుంట పాలెం సచివాలయం ఎదుట మహిళలు నిరసనకు దిగారు. మాసచివాలయం మా గ్రామం లో ఉండాలి అని డిమాండ్ చేసారు. సచివాలయం మా గ్రామంలో ఉంటే అధికారులకు ఇబ్బంది ఏంటి అని ఆగ్రహం వక్తం చేసారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సచివాలయం లో గ్రామస్తులు కి తెలీయి కుండా వస్తువులు తీసుకు వెళు తున్నారని మండిపడ్డారు.

## చోరీ సొత్తు స్వాధీనం

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా మునగ పాక మం డలం, గంతవానిపాలెంకు చెందిన కరణం ఉమావతి ఇంట్లో చోరీకి గురైన 17.5 తులాల బంగా రాన్ని పోలీసులు నాలుగు రోజుల్లోనే స్వాధీనం చేసుకున్నారు. ఫిబ్రవరి 19 రాత్రి కొక్కిరపల్లి జంక్షన్ వద్ద అనకాపల్లికి చెందిన కోన రాజేష్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి 30.39 లక్షల విలువైన 16.5 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు. ఈ కేసును పరవాడ డీఎస్పీ వి. విష్ణు స్వరూప్ పర్యవేక్షించారు.

## తూర్పు గోదావరి జిల్లాలో తుపాకీ బుల్లెట్ల కలకలం

**రాజమండ్రి** తూర్పు గోదావరి జిల్లా పంగిడి దగ్గర వెహికల్ చెకింగ్లో యూపీకి చెందిన అహ్మద్ సమీర్ హుస్సేన్ నుంచి 15 బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏడేళ్లుగా దేవెర్లలో నివాసముంటున్న సమీర్ హుస్సేన్ను అరెస్టు చేసారు. సమీర్ హుస్సేన్కు బుల్లెట్లు ఇచ్చిన మరో వ్యక్తి ఆదిత్య రాజ్ కోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. ఆదిత్యరాజ్ దగ్గర ఆయుధాలు కూడా ఉన్నట్లు సమీర్ హుస్సేన్ వెల్లడించారు. ఇప్పటికే ఆదిత్యరాజ్పై రాజమండ్రి పీఎస్లో కేసులు వున్నట్లు సమాచారం..

## పలమనేరులో చిట్టీల పేరుతో కుచ్చుటోపీ..!

**చిత్తూరు** పలమనేరులో చిట్టీల భాగోతం బయటపడింది. సుమారు రూ.14 కోట్లకు దివాలా పిటిషన్ చిట్టీల వ్యాపారి వెంకట్రావు దాఖలు చేసారు. విషయం తెలిసి వెంకట్రావు ఇంటి వద్ద బాధితులు ఆందోళన కు దిగారు. ఒక్కొక్కరినీ రూ.లక్షల్లో మోసం చేసిన వెంకట్రావు నిర్వాకంతో 400 కుటుంబాలు రోడ్డున పడ్డామని బాధితుల ఆవేదన.

## ఏసీబీ వలలో మంథని సబ్ రిజిస్టార్

పెద్దపెల్లి పెద్దపల్లి జిల్లాలోని మంథనిలో ఓ ప్రభుత్వ అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మంథని సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న కాసర్ల రాజేందర్, భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం స్వీకరిస్తుండగా అధికారులు అదుపులోకి తీసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే, ఒక వ్యక్తి కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేసేందుకు సబ్ రిజిస్ట్రార్ రాజేందర్ రూ. 16,500 లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. రాజేందర్ సూచన మేరకు, బాధితుడు ఆ డబ్బును రషీద్ అనే ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్‌కు మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇస్తుండగా ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే, తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా తమను సంప్రదించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## అంబటి రాంబాబు, జక్కంపూడి రాజాలపై కేసు నమోదు

- రాజమండ్రి నుంచి గుంటూరు వస్తూ కార్లతో ర్యాలీ
- తమ నోటీసులను ఉల్లంఘించారంటూ అంబటి, జక్కంపూడిలపై కేసు నమోదు
- కేసును విచారిస్తున్న రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ

మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుపై మరో కేసు నమోదయింది. ఆయనతో పాటు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పలువురు వైసీపీ నేతలపై కూడా రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన నోటీసులను ధిక్కరించి భారీ ర్యాలీ నిర్వహించడంతో వివిధ సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. ఈ కేసును రాజమండ్రి ప్రకాశ్ నగర్ సీఐ బాజీలాల్ విచారణ చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... 18 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న అంబటి రాంబాబు రెండు రోజుల క్రితం బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈనెల 19న రాజమండ్రి నుంచి గుంటూరుకు బయలుదేరిన అంబటి రాంబాబుకు పోలీసులు సెక్షన్ 30 కింద నోటీసులు అందించారు. కార్లతో భారీ ఊరేగింపు నిర్వహించవద్దని, రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిపై అధిక వాహనాలతో వెళ్లకూడదని నోటీసులో పేర్కొన్నారు. అయినప్పటికీ అంబటి, జక్కంపూడి రాజా తమ అనుచరులతో కలిసి కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై కేసులు నమోదయ్యాయి.

## విజయవాడలో లంచం తీసుకుంటూ పట్టుబడ్డ రెవిన్యూ ఉద్యోగి

**విజయవాడ** విజయవాడ సింగ్ నగర్ నార్త్ జోన్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ విషయంలో డిప్యూటీ తాసిల్దార్ అప్పారావు రూ.12,000లు లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ డీస్పీ సుబ్బారావు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే నార్త్ ఎమ్మార్వో కార్యాలయం మీద ఫిర్యాదులు రావడంతో నిఘా పెట్టినట్లు వివరించారు. దాడుల్లో ఏసీబీ సీఐ నాగరాజు, సత్య నారాయణలు పాల్గొన్నారు

## కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**కామారెడ్డి** బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, షబీర్ అలీ మధ్య భూ కబ్జాల ఆరోపణలు ఉద్రిక్తతను రేపాయి. బీజేపీ ఎమ్మెల్యే, అరోరా భూములు కబ్జా చేశాడని షబీర్ అలీ ఆరోపిం చడం, దాంతో దమ్ముంటే చర్చకు రావాలని వెంకటరమణ రెడ్డి సవాల్ విసరడం తెలిసిందే. వెంకటరమణారెడ్డి సవాల్ స్వీకరించి, అతని క్యాంపు కార్యాలయానికి కాంగ్రెస్ నాయకులు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను బీజేపీ కార్యకర్తలు అడ్డుకు న్నారు. ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. అక్కడికి వచ్చిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి, కారును బోల్తా పడేసారు. పరిస్థితి అదుపుతప్పడంతో కాంగ్రెస్ నాయకుడు మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## భద్రాద్రి జిల్లాలో పులి సంచారం..

**- భయాందోళనలో ఆయా గ్రామాల ప్రజలు...**

**భద్రాద్రి కొత్తగూడెం** ఆళ్లపల్లి అటవీ రేంజ్ పరిధిలో పులి కదలికలు స్థానికులను కలకలం సృష్టిస్తున్నాయి.. ఆళ్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ సమీపంలోని చింతల గుంపు అటవీ పరిధిలో పెద్ద వెంకటాపురం ప్రధాన రహదారిపై పెద్దపులి పాదముద్రలను స్థానికులకు గుర్తించారు. వాటిని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆళ్లపల్లి అటవీశాఖ రేంజర్ కు గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సెక్షన్ ఆఫీసర్ సురేష్ అటవీ శాఖ సిబ్బందితో ఆ గ్రామానికి చేరుకొని పాదముద్రలు సేకరించారు. అనంతోగు వైపు పెద్దపులి వెళ్లినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి రేంజర్ కిరణ్ ఆధ్వర్యంలో పాదముద్రలను గుర్తించి పులి పాద ముద్రలుగా ధ్రువీకరించారు. సమీప గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతులు పశువుల కాపరులు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని అటవీశాఖ అధికారులు సూచించారు.

# ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సభ్యత్వ నమోదును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాలి

- పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ - ప్రజలతో మమేకమై జనసేన 'ఉద్యమి' సభ్యత్వ నమోదును ముందుకు తీసుకెళ్లండి
- ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సభ్యత్వ నమోదును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్లాలి
- సమష్టిగా రెండు వారాల సమయాన్ని వినియోగించుకుందాం
- పార్లమెంటు నియోజకవర్గాలకు సమన్వయకర్తల నియామకం
- జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రణాళికపై టెలీ కాన్ఫరెన్సు నిర్వహించిన పార్టీ పీఏసీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**మంగళగిరి (ప్రశ్న న్యూస్ )** జనసేన పార్టీ సభ్యత్వ నమోదు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉన్నత ఆలోచనలు, మహోన్నత ఆశయాలతో నిండిన యజ్ఞం. పార్టీ సిద్ధాంతాలు, భావజాలం నమ్మిన ప్రతి ఒక్క జన సైనికుడు, వీర మహిళ సభ్యత్వ నమోదును మనసు నిండా భావోద్వేగంతో చేస్తారు. మనమంతా బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సభ్యత్వ నమోదును అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల నిర్వహణ కోసం, వచ్చే స్థానిక సంస్థల్లో పార్టీకి బలాన్ని సమీకరించేలా ఈ బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం సమన్వయం కోసం పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించారని తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా కార్యక్రమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే సమన్వయకర్తలతో శనివారం మధ్యాహ్నం మనోహర్ గారు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'పార్టీ సభ్యత్వ నమోదు మీద ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దృష్టి నిలపాలి. శాసనసభ, మండలి సమావేశాలు ఉన్నందున, సమావేశాలకు హాజరవుతూనే, మిగిలిన సమయాన్ని పూర్తిగా పార్టీకి కేటాయించాలి. సభ్యత్వ నమోదు కార్యక్రమం మీద క్షేత్రస్థాయి నుంచి పక్కా ప్రణాళికను రూపొందించుకొని ముందుకు వెళ్లాలి. క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, స్థానికంగా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేలా చొరవ తీసుకుంటే బాగుంటుంది. దీనివల్ల పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ వారాంతంతో లెక్క పెడితే మరో మూడు వారాంతాలు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కిందకు వస్తాయి. ప్రతి వారం కూడా నాయకులు సమావేశాలను ఏర్పాటు చేసుకొని, ఎన్ని సభ్యత్వాలు పూర్తి అయ్యాయి. ఇంకా ఎంత మేర చేయవచ్చు అనే విషయాలను చర్చించుకోవాలి. సమీక్షించుకోవాలి అని తెలిపారు.

### స్పష్టమైన నివేదిక తయారు చేసుకోండి

క్షేత్రస్థాయికి వెళ్లి పార్టీ సభ్యత్వాన్ని నమోదు చేయించడం రాజకీయ కార్యక్రమంగా భావించాలి. పార్టీకి సానుకూలతలు, ప్రతికూలతలపై క్షేత్రస్థాయి వివరాలను నమోదు చేసుకోండి. ప్రతి ఒక్కరినీ కలుస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకోండి. గమనించిన ప్రతి అంశాన్ని నివేదిక రూపంలో సిద్ధం చేస్తే భవిష్యత్తు కార్యక్రమాలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు ఎంతగానో తోడ్పడుతుంది. ఎక్కడా సమన్వయ లోపం రాకుండా బాధ్యతగా సభ్యత్వ నమోదును చేసేలా బాధ్యతలు తీసుకోండి. ఏ సాంకేతిక సమస్య వచ్చినా మన ఐటీ టీం దాన్ని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుంది. అలాగే ఇతర సమస్యలు ఏమైనా ఉంటే పార్టీ కేంద్ర కార్యాలయంలో ముగ్గురు సభ్యులతో ప్రత్యేక కో ఆర్డినేషన్ బృందాన్ని ఏర్పాటు చేశాము. ఈ వారం నుంచి ప్రత్యేక సమావేశాలు అన్ని నియోజకవర్గాల్లో సన్నద్ధత సమావేశాలు నిర్వహించాలి" అన్నారు.

## నక్కపల్లిలో జూద శిబిరంపై పోలీసుల దాడి

- నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం



అనకాపల్లి (ప్రశ్న న్యూస్ ) ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు జారీ చేసిన ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా నక్కపల్లి ఇన్స్పెక్టర్ మురళి నేతృత్వంలో, ఎస్సై సన్నీబాబు వారి సిబ్బంది కలిసి నేడు నక్కపల్లి మండలంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.?నక్కపల్లి మండలం సెట్టిబలిజిపేట శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు రహస్యంగా జూదం (పేకాట) ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దాడి నిర్వహించారు.?ఈ దాడిలో జూదగాళ్ల వద్ద నుండి కింది వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు:? నగదు: ?11,460/మొబైల్ ఫోన్లు 3 పేక ముక్కలు?జూదానికి పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారిపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## హిందూజా బొగ్గు లారీలను వెంటనేనిలుపుదల చేయాలి

- ప్రజల ఆరోగ్యాలు కాపాడాలి
- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్) పరవాడ. మండల పరిషత్ కార్యాలయం జంక్షన్ లో హిందూజా బొగ్గు లారీలను ఈ మార్గం మీదగా నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గని శెట్టి మాట్లాడుతూ హిందూజా బొగ్గు లారీలనుఈ మార్గం మీదగా ప్రయాణించడం వలన తీవ్రమైన బొగ్గు ఈ రోడ్లపై పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లారీలు నిండు ధూళి రోడ్లపై ప్రజలు ఈ మార్గంలో ప్రయాణించడమే నరకంగా భావిస్తున్నారు అన్నారు. పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్, సినిమా హాల్ జంక్షన్, సబ్ స్టేషన్, లంకెలపాలెం గ్రామం పూర్తిగా ధూళితో మూసి వేయబడింది అన్నారు. ఈ గ్రామాల్లో ప్రజలు ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని గని శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అధిక లోడుతో ప్రయాణిస్తున్న లారీలపై ఆర్టీవో అధికారులు దాడులు చేసికేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మార్గంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, రోడ్లు పూర్తిగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి అన్నారు. హిందూజా కి రైల్వే ద్వారా బొగ్గు తరలించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల్ని రకంగా కాలుష్యానికి నెట్టు వేయడం అన్యాయం అన్నారు. వెంటనే బొగ్గు దూళి లారీలపై చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. హిందూజా కంపెనీ బొగ్గు లారీలకు బదులుగా రైల్వే మార్గం ద్వారా బొగ్గు తరలించుకోవాలి తప్ప ఈ మార్గంలో ప్రయాణించడం వలన ప్రజల తీవ్ర అనారోగ్యాలు జబ్బులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే ఈ మార్గం నుండి బొగ్గు లారీలు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హిందూజా కంపెనీకి అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రజల్ని కాలుష్యంలో హిందూజా యాజమాన్యం నెట్టివేస్తుందని ప్రభుత్వాలు కళ్ళు అప్పగించుకొని చూస్తున్నాయని గని శెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పికొండ నాగరాజ్, శ్రీనివాసరావు, రాజు, సత్యనారాయణ, అప్పల నరసమ్మ, చిన్న, ఫాతిమా బేగం, తదితరులు పాల్గొన్నారు

## సంకల్ప కళా గ్రామంలో విజయవంతంగా ముగిసిన కార్యశాల

- నేవీ ప్లీట్ రివ్యూ ప్రతినిధులతో మూడవరోజు
- పర్యావరణ హితంగా జీవించుదాం అన్న ప్రతినిధులు
- 50 దేశాల నావికాదళ ప్రతినిధులను ఆకట్టు కున్న సంకల్ప



విశాఖపట్నం (ప్రశ్న న్యూస్ )భారతీయ నౌక దళం విశాఖపట్నం నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్రివ్యూ లో భాగంగా మూడవరోజు పెందుర్తి మండలం పినగాడి గ్రామానికి చేరువలో సంకల్ప కళ గ్రామంలో సహజరంగుల అద్దకం మీద కార్యశాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ఉన్న పలువురు నావికాదళ అధికారుల కుటుంబీకులు పాల్గొన్నారు.నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ ఈస్ట్రన్ రీజియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సంకల్ప కళా గ్రామంలో తయారవుతున్న వివిధ చేతి వృత్తులను పరిశీలించారు. సహజ రంగులతో తయారయ్యె చేనేత వస్త్రాలు, ప్రకృతి ఆధారంగా తయారు చేస్తున్న లక్క బొమ్మలు, పురాతన పద్ధతి లో ఆరోగ్యకరంగా ఎద్దు, కట్టె గానుగతో తయారు చేస్తున్న నూనెలును పరిశీలించారు. అలాగే సంకల్ప కళా గ్రామంలో సహజంగా పురాతన పద్ధతిలో పండించి తయారు చేస్తున్న పప్పు ధాన్యాలను విసరడం, దంచడం వంటి పనులను వారు కూడా ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు, అలాగే వాటితో దించి, విసిరి ఆనందించారు. అనంతరం ఈ ప్రతినిధుల బృందం సహజరంగులతో టై అండ్ డై వర్క్ షాప్ లో పాల్గొని వివిధ రకాల ఆకృతల్లో దుస్తులను నేయడం , రంగులు అద్దడం, వస్త్రాలు కుట్టడం చూసి తెలుసుకున్నారు. అనంతరం ప్రకృతి ఆధారంగా పండించిన పంటలతో తయారు చేసిన ఆహార పదార్థాలను ఆరగించారు.ఈ కార్యక్రమంలో నావికాదళ ఉన్నతాధికారుల సతీమణులు , పిల్లలు పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం తరపున జమీల్యా ఆకుల కార్యక్రమాలను సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల వర్మ, జర్నలిస్ట్ నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తులసి నేచురల్స్ అధినేత తూర్పాటి సత్యనారాయణ , జనరేషన్ యువ ప్రతినిధి నరేష్ తదితరులు పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతిరావు ఆయన సతీమణి పార్వతి, సిబ్బంది అలుపెరుగకుండా పూర్తి స్థాయిలో కృషి చేశారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ బోధనలు స్ఫూర్తిదాయకం

- తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ దే
- బిడిఎల్ లో సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు సొంత నిధులు
- మ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరు లో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు.. భారీ ర్యాలీ





**పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్)** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గిరిపుత్రులు, గిరిజనుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని.. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు పరిధిలోని బిడిఎల్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి పదిహేను లక్షల రూపాయల సొంత నిధులు అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను అధికారికంగా ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం నుండి జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ ప్రభుత్వ ఉద్యోగ రంగాల్లో గిరిజనులకు పెద్ద పీట వేయడం జరిగిందని తెలిపారు. గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా ఉపకార వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి రంగంలోనూ గిరిజన బిడ్డలు ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం గర్వకారణమని అన్నారు.ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులను నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.అనంతరం ఉత్సవ సమితి ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ముత్తమ్మ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, బంజారా సంక్షేమ సంఘం, బంజారా ఉద్యోగ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏయూలో ఉద్రిక్తతకు ఆర్ ఎస్ ఎస్ కారణం : ప్రియాంక దండి



విశాఖపట్నం(ప్రశ్న న్యూస్)బీజేపీ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ఆర్ ఎస్ ఎస్ కార్యకలాపాలు వేగం పుంజుకున్నాయని ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బీజేపీని విస్తరించాలని చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఏ ఎస్ ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకులపై ఏ బి వి పి, ఆర్ ఎస్ ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తున్నామని, ఆర్ ఎస్ ఎస్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చొరబడి గొడవలు చేయడానికి సిద్ధమవుతోందని, వీసీ ఆర్ ఎస్ ఎస్ సానుభూతిపరుడని చూసి చూడనట్టు వదిలేస్తాడని గతంలోనే హెచ్చరించానని, ఇప్పుడు అదే నిజమైందని ప్రియాంక అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆర్ ఎస్ ఎస్ శాఖ కార్యకలాపాలు వాలీబాల్ కోర్టు మైదానంలో చేస్తుండగా ఏ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు ప్రశ్నించగా వారి పై దాడి చేసారని, వీసీ అనుమతి ఎలా ఇచ్చారని, ఏ బి వి పి కార్యక్రమాలలో ఆర్ ఎస్ ఎస్ కు చెందిన వ్యక్తులు పాల్గొంటే వీసీ నిద్రపోతున్నారా అని ఆమె ప్రశ్నించారు. ఏ యూ విద్యార్థుల పై ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు చేసిన దాడి పై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ప్రియాంక డిమాండ్ చేసారు. ఏ యూలో ఉద్రిక్తత తగ్గిన తరువాత విద్యార్థి నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మళ్లీ ఆర్ ఎస్ ఎస్ యూనివర్సిటీలో అడుగు పెట్టకుండ, విద్యార్థుల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టకుండ చర్యలు తీసుకోవాలని, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, అలాంటిది ఆర్ ఎస్ ఎస్ మూకలు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెడ్డ పేరు తీసుకువచ్చారని, యూనివర్సిటీలో శాంతియుత వాతావరానికి అధికారులుకు ప్రభుత్వానికి వినతిపత్రం అందిస్తామని ప్రియాంక తెలిపారు.

## ఐదవ వార్డులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

- మన ఇంటి పరిసరాలు శుభ్రం మన బాధ్యత
- కుక్కలతో చాలా జాగ్రత్తగా ఉండాలి
- 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత




**విశాఖపట్నం(ప్రశ్న న్యూస్)** మధురవాడ జోన్ పరిధిలోని ఐదవ వార్డులో "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని పురస్కరించుకుని పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఇళ్ల చుట్టూ చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వ్యాధులు నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా వీధుల్లో తిరిగే కుక్కల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్వచ్ఛతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని, అలా చేయడం వలన మన కుటుంబం,మన నగరం,మన దేశ ప్రజల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. అనంతరం ఆమె అసిస్టెంట్ మెడికల్ అధికారి రాజా రవికుమార్,ఎస్ ఎస్ శ్రీనివాసరాజు,శానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్,సచివాలయ కార్యదర్శులు స్థానిక ప్రజలు, యువత డ్వాక్రా మహిళలుతో కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి కొమ్మాది జంక్షన్ నుండి శివశక్తి నగర్ రోడ్డు వరకు అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

## పెరుమాళ్ల పల్లిలో స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమం

**తిరుపతి** తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లిలో స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్వర్ణాంధ్ర?స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో బాగంగా జీరో లిటర్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొని గ్రామస్తులకు తడి?పొడి చెత్త వేర్వేరు సేకరణ, రీసైక్లింగ్ సర్క్యులర్ ఎకానమీ ప్రాముఖ్యతపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర?స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రత్యేక థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం జనవరి నుంచి నిరంతరంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఈ నెల కార్యక్రమంలో ఈ నెల థీమ్‌గా జీరో లిటర్ గవర్నెన్స్ అమలవుతోందన్నారు.జీరో లిటర్ గవర్నెన్స్ అంటే ఎటువంటి చెత్త బయట పడవేయకుండా, ఇంటి వద్దే తడి చెత్త?పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించడం అని తెలిపారు. తడి చెత్తను ఎరువుగా మార్చి కూరగాయల సాగుకు వినియోగించుకోవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగ వస్తువులుగా తయారు చేయవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా స్వచ్ఛ రథం ద్వారా చెత్త సేకరణ విధానాన్ని ప్రదర్శించారు. ఇద్దరు విద్యార్థులు సుమారు 11 కిలోల పాత నోటుబుక్స్, పేపర్లు అందజేసి, వాటి విలువగా వచ్చిన డబ్బుతో కొత్త నోటుబుక్స్ మరియు స్టేషనరీ కొనుగోలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.

# కచ్చే రాస్తే పర్యావరణ కేంద్రంలో అరుదైన ‘ఔషధ మూలికా వనం’

**- ఆయుర్వేద పరంపర, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ సంస్థల సంయుక్త సహకారం**

**- జూన్ నెలలో భారీ ఎత్తున విత్తన బంతులతో పచ్చదనం పెంపు - సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణ స్వామి, ఎం.డి. రఫియుద్దీన్‌ల పిలుపు**






కచ్చే రాస్తేతో ఒప్పందం



ప్రపంచంలో అతిపెద్ద పక్షి ఆస్ట్రిచ్ పక్షి గుడ్డు

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** మేడ్చల్ సమీపంలోని ‘కచ్చే రాస్తే’ పర్యావరణ పరిరక్షణ అవగాహన కేంద్రంలో అతి త్వరలో ఒక అద్భుతమైన ‘అరుదైన ఔషధ మూలికా వనం’ రూపుదిద్దుకోనుంది. ఈ బృహత్తర కార్యక్రమానికి ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణ స్వామి, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.డి. రఫియుద్దీన్ తమ పూర్తి సహకారం అందించనున్నారు. ఈ వినూత్న ప్రయత్నం పట్ల ‘కచ్చే రాస్తే’ పర్యావరణ కేంద్రం వ్యవస్థాపకులు నందకిషోర్ హర్షం వ్యక్తం చేస్తూ ఇరువురు అధ్యక్షులను కేంద్రానికి సాదరంగా ఆహ్వానించారు. ఇటీవల మూలికా వనం, హోటల్ ది ప్లాజా తదితర ప్రాంతాల్లో వీరు సంయుక్తంగా చేపట్టిన ఔషధ మొక్కల పంపిణీ, అవగాహన సదస్సులు ఒక పచ్చని ఉద్యమంలా కొనసాగుతున్నాయని ఆయన ప్రశంసించారు. పక్షులు, జలచరాలు వృక్ష జాతులతో ఇప్పటికే ఎంతో విజ్ఞానదాయకంగా ఉన్న ‘కచ్చే రాస్తే’ కేంద్రంలో ఇప్పుడు ఈ ఔషధ వనాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి జీవవైవిధ్యం మరింత సంపూర్ణంగా మారుతుందని, సేవాభావంతో ముందుకు వచ్చిన ఈ అనువంశిక వైద్యులకు నందకిషోర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### జూన్‌లో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం

ఈ సందర్భంగా సింహాచలం లక్ష్మణ స్వామి మాట్లాడుతూ ఇప్పటికే అనేక అరుదైన ఔషధ మొక్కలు అంతరించిపోతున్నాయని, వాటిని రాబోయే తరాల కోసం రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ‘కచ్చే రాస్తే’ కేంద్రంలో మూలికా వనాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. నగరంలోని ఇతర పార్కుల నిర్వాహకులు, ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు ముందుకు వస్తే వారి ప్రాంతాల్లో కూడా ఉచితంగా ఔషధ మొక్కల అవగాహన సదస్సులు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటికే పలు సంస్థలు తమతో ఒప్పందం చేసుకోవడానికి ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుగానే విత్తన బంతులు తయారు చేస్తున్నామని, జూన్ నెలలో భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులు నిస్వార్థంగా తాము చేస్తున్న ఈ ప్రకృతి సేవలో భాగస్వాములు కావాలని, తమతో కలిసి నడవాలని సింహాచలం లక్ష్మణ స్వామి, రఫియుద్దీన్ పిలుపునిచ్చారు.

### సంప్రదింపు వివరాలు

సింహాచలం లక్ష్మణ స్వామి (వ్యవస్థాపక అధ్యక్షులు, ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం – నమోదు సంఖ్య: 979/2025)చరవాణి సంఖ్య: 9908289830 ఎం.డి. రఫియుద్దీన్ (వ్యవస్థాపక అధ్యక్షులు, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ – నమోదు సంఖ్య: 49/2025)

## స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర” కార్యక్రమంలో ఈ నెల థీమ్‌గా “జీరో లిటర్ గవర్నెన్స్.



ఇంటి వద్దే తడి--పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా చెత్త తగ్గింపు, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుంది“స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ” తీసుకుని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెత్తను వేరు చేసి అందిస్తూ పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ సహకరించాలిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తిరుపతి,(ప్రశ్న న్యూస్) తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లిలో స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన “స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర” కార్యక్రమంలో ఈ నెల ప్రత్యేక థీమ్‌గా “జీరో లిటర్ గవర్నెన్స్” పై అవగాహన కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొని గ్రామస్తులకు తడి--పొడి చెత్త వేర్వేరు సేకరణ, రీసైక్లింగ్ మరియు సర్క్యులర్ ఎకానమీ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో ప్రతి నెల మూడో శనివారం “స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర” కార్యక్రమం ప్రత్యేక థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం జనవరి నుంచి నిరంతరంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఈ నెల కార్యక్రమంలో ఈ నెల థీమ్‌గా “జీరో లిటర్ గవర్నెన్స్” అమలవుతోందన్నారు. జీరో లిటర్ గవర్నెన్స్ అంటే ఎటువంటి చెత్త బయట పడవేయకుండా, ఇంటి వద్దే తడి చెత్త--పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించడం అని తెలిపారు. తడి చెత్తను ఎరువుగా మార్చి కూరగాయల సాగుకు వినియోగించుకోవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగ వస్తువులుగా తయారు చేయవచ్చని తెలిపారు.

## అనంతబాబుపై జగన్‌కు అమితమైన ప్రేమ

**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు - ఎమ్మెల్సీ పదవికి అనంతబాబు అనర్హుడు.**
**- అనంతబాబును వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలి.- జగన్ అండతోనే దళితులపై దాడులు.**
**- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు**




**మంగళగిరి(ప్రశ్న న్యూస్)** ఒక దళిత యువకుడిని అతి క్రూరంగా చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తికి రాజ్యాంగ పదవిని అప్పగించి ఆ హంతకుడిని వేనకేసుకురావడం జగన్ నేర ప్రవృత్తికి నిదర్శనమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబు మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రజలను వేధించి, హింసించే వారికి కీలక పదవులు ఇవ్వడం వైసీపీ రాజ్యాంగం అని ఆయన ధ్వజమెత్తారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 మే 19న అర్ధరాత్రి ఒక దళిత యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటనతో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన దళిత యువకుడిని తీసుకెళ్లి చంపి డోర్ డెలివరీ చేసింది అధికార పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబు అని తెలిసి రాష్ట్ర ప్రజలు నివ్వెరబోయారు. నా ఎస్సీలు, నా బీసీలు అని ఎన్నికల ముందు మాట్లాడే జగన్ రెడ్డి అధికారంలో ఉండగా ఒక దళిత యువకుడిని చంపిన వ్యక్తిని సొంత తమ్ముడిలా అండగా నిలవడం దారుణం. ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదు. కనీసం దళిత యువకుడైన డ్రైవర్ సుబ్రహ్మణం కుటుంబానికి న్యాయం కూడా గత ప్రభుత్వం. జగన్ రెడ్డి కనీసం హత్య విషయంపై ప్రస్తావన కూడా చేయలేదు. చంపడం, డోర్ డెలివరీ చేయడం మా పార్టీ డీఎన్ఏ అన్నట్టు వైసీపీ నాయకులు వ్యవహరించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ పోరాటంతో దళిత యువకుడిని హత్య చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు శిక్ష పడింది. జైలుకు వెళ్లిన కొన్ని రోజులకే జగన్ అన్న అండతో బయటికి వచ్చాడు. దర్జాగా శాసనమండలి సమావేశాల్లో ఒక హంతకుడిని కూర్చోబెట్టి రాజ్యాంగాన్నే జగన్ రెడ్డి అపహాస్యం చేశాడు. తాజాగా సుప్రీంకోర్టు ఈ కేసులో తీర్పు ఇవ్వడం జగన్ పార్టీకి చెంపపెట్టు. కూటమి ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. ఈ హత్య కేసులో ఉన్న నేరస్థులను, వారికి సహకరించిన వారిని ఎవ్వరిని వదిలిపెట్టేది లేదు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అండ:ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**- ఆపదలో ఉన్న కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అండ**
**- రూ.2కోట్ల 44 లక్షల 16,613ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**



**పుట్టపర్తి (ప్రశ్న న్యూస్)** పుట్టపర్తి నియోజవర్గానికి చెందిన 243 మందికి రూ.2కోట్ల 44 లక్షల 16,613 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతపురం లోని పల్లె నివాసంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శనివారం పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన 12 మందికి రూ. 6లక్షల 42వేల 682 లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజవర్గం లో సుమారు 243 మందికి 2కోట్ల 44 లక్షల 16,613 లను అందజేసినట్లు తెలిపారు. కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉన్నారని తెలిపారు. ఆపద సమయంలో రక్త సంబంధీకులు కూడా సహాయం చేయడానికి వెనకడుగు వేస్తారని అలాంటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నేనున్నానంటూ ఆ కుటుంబానికి అండగా నిలిచి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారని కొనియాడారు. ఆపద సమయంలో ఉన్న కుటుంబానికి స్వయాన రక్త సంబంధిత వ్యక్తులు కూడా సాయం చేయరని అలాంటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజవర్గానికి చెందిన నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పండగలో కార్యక్రమంలో పాల్గొన్న హోం మంత్రి అనిత



**పాయకరావుపేట (ప్రశ్న న్యూస్)** పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. మండే ఎండను లెక్కచేయకుండా పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మంత్రి పేరుపేరునా మంత్రి అనిత కృతజ్ఞతలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని గుర్తుచేసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్న మంత్రి, గత 20 నెలల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.32 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజే రూ.29 కోట్ల వ్యయంతో పలు రోడ్లకు శంకుస్థాపనలు చేశామని చెప్పారు. వెంకటనగరం గ్రామానికే సుమారు రూ.4 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని వెల్లడించారు. గ్రామంలో బీచ్ రోడ్డుకు సంబంధించిన సమస్యను పరిష్కరించామని, రూ.44 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఎండాకాలంలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జల జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తున్నామని,మత్స్యకారులకు ఇంజన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మత్స్యకార మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.రాష్ట్రానికి నాలుగు జెట్టీలు మంజూరైతే, పాయకరావుపేట నియోజకవర్గానికి రెండు జెట్టీలు తీసుకొచ్చానని పేర్కొన్నారు. వెంకటనగరం గ్రామంలో మినీ జెట్టి ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అభివృద్ధి అంటేనే చంద్రబాబు అనే నమ్మకం ప్రజల్లో ఉందని, 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు రాబోతున్నాయని, యువతకు వేలాది ఉద్యోగాలు కల్పించబడనున్నాయని తెలిపారు. భవిష్యత్తులో పాయకరావుపేట మరో జంషెడ్పూర్ గా మారుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడిన ఫణీంద్ర రెడ్డికి మెరుగైన వైద్యం అందేలా పర్యవేక్షణ చేయండి

**- నగర కమిషనర్ మయూర్ అశోక్**



**గుంటూరు(ప్రశ్న న్యూస్)** నగరపాలక సంస్థ పరిధిలోని నల్లచెరువులో శుక్రవారం రాత్రి వీధి కుక్కల దాడిలో గాయపడిన ఫణీంద్ర రెడ్డికి మెరుగైన వైద్యం అందేలావీధి కుక్కల దాడిలో గాయపడిన ఫణీంద్ర రెడ్డికి మెరుగైన వైద్యం అందేలా జిజీహెచ్ వైద్యులతో సమన్వయం చేసుకుంటూ, తన ఆరోగ్యం కుదుట పడే వరకు జిఎంసి సిఎంఓహెచ్, ఎంహెచ్‌ఓలు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు.

బాలుడిపై వీధి కుక్కల దాటి ఘటన తెలియగానే తక్షణం స్పందించిన కమిషనర్ ప్రజారోగ్య అధికారులు, జిజిహెచ్ సూపరిండెంట్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నల్ల చెరువులో ఫణీంద్రరెడ్డి అనే బాలుడిపై వీధి కుక్కల దాడి దురదృష్టకరమని, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణలు జిజిహెచ్ లో బాలుడు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు తనకు తెలియచేయాలని ఆదేశించామన్నారు.

## హిందువుల మనోభావాలను దెబ్బతీసినందుకు జగన్ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు(ప్రశ్న న్యూస్)శాసనమండలిలో వైసీపీ నేతలు ప్రదర్శించిన తీరు సభ్య సమాజం వ్యతిరేకిస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. శాసనమండలిలో (వైసీపీ) నేతలు వేంకటేశ్వరస్వామి ఫోటోలు చేతబట్టి, కాళ్లకు చెప్పులు షూలు వేసుకుని నినాదాలు చేస్తూ సభలోకి రావడం క్షమించరాని నేరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. దేవుడి ఫోటోలను సభలో ప్రదర్శిస్తూ గలాటా చేయడం, అనంతరం మండలి వాయిదా పడిన వెంటనే వాటిని టేబుల్లపై విసిరేయడం అత్యంత అవమానకరమని అన్నారు. హిందువుల కోట్లాది మనోభావాలను కించపరిచేలా వైసీపీ సభ్యులు ప్రవర్తించారని, దేవదేవుడైన వేంకటేశ్వరస్వామికి మహాపరాధం చేశారని గళ్ళా మాధవి మండిపడ్డారు. దేవుడంటే భయం, భక్తి లేకుండా వ్యవహరించడం వైసీపీ నేతల మూర్ఖత్వానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.వైసీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉందని, భవిష్యత్‌లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని గళ్ళా మాధవి హెచ్చరించారు.

## పేదలకు వైద్యం, విద్య పట్ల కూటమి ప్రత్యేక శ్రద్ధ

**- సంక్షేమం అమలులో దేశానికే ఏపీ రోల్ మోడల్**
**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



**అద్దంకి(ప్రశ్న న్యూస్)** పేదలకు నాణ్యమైన వైద్యం, విద్యను అందించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో మంత్రి గొట్టిపాటి శనివారం పర్యటించారు. పుట్టావారి పాలెంలోని అతిథి గృహంలో 85 మంది లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను, పేదలకు కార్పొరేట్ వైద్యాన్నిఅందిస్తున్నామని తెలిపారు.

అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఆస్పత్రుల ఖర్చుతో ఆర్థిక ఇబ్బందులు ఎదురు కాకూడదనే, ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. ఇటువంటి ఎన్నో కార్యక్రమాల నిర్వహణతో, పేదలకు సంక్షేమాన్ని అందించడంలో దేశానికే ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుంటున్న నీచ చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. చట్ట సభల్లో దేవుడి ఫోటోతో రాజకీయ నినాదాలు చేయడం దేశంలోనే ఇంత వరకు ఎక్కడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి విధానాలను ప్రజలు కూడా ఉపేక్షించరని ఆయన హెచ్చరించారు. మహాపచారం చేసి కూడా బుకాయించడం కేవలం వైసీపీ నేతలకు మాత్రమే చెల్లుతుందని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. ఏదేమైనా వైఎస్సార్ కాంగ్రెస్ పాపాలను భరించడానికి ప్రజలెవరూ సిద్ధంగా లేరని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై బీఆర్ఎస్ విమర్శలు నిరాధారం

- కనికరపు రాకేష్ కౌంటర్
- అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు
- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ : కనికరపు రాకేష్



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి తట్టుకోలేకే బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మండిపడ్డారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఉనికి కోసం విమర్శలకే పరిమితమవుతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలనే ఉద్దేశంతోనే పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని, దీనిని రాజకీయ లాభనష్టాల కంటే ప్రజాహితం దృష్ట్యా చూడాలని రాకేష్ అన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ల చేరికపై ఆ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలు వారి ఓటమి భయానికి సంకేతమని వ్యాఖ్యానించారు.దళితుల సంక్షేమంపై మాట్లాడే ముందు పదేళ్ల పాలనలో మీరు చేసిన పనులను వివరించాలని సవాల్ విసిరారు. నిర్మించిన దళిత గడపల నాణ్యతపై ప్రజల్లో అసంతృప్తి ఉందని, ఈ విషయంపై శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సాక్షిగా బహిరంగ చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించి, తర్వాత ప్రజలను మర్చిపోయే నాయకులను వేములవాడ ప్రజలు తిరస్కరించారని, అందుకే గత ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితమయ్యారని గుర్తు చేశారు. ప్రాంతానికి సంబంధం లేని వ్యక్తులతో ప్రెస్ మీట్లు నిర్వహించడం బీఆర్ఎస్ బలహీనతకు నిదర్శనమని విమర్శించారు.రోడ్లు, బ్రిడ్జులు, డ్రైనేజీ వ్యవస్థల పునరుద్ధరణను కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా చేపడుతోందని, పట్టణంలో కనిపిస్తున్న మార్పు ప్రజలకే స్పష్టమని రాకేష్ తెలిపారు. అభివృద్ధి పనులపై అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.వేములవాడను అభివృద్ధిలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ లక్ష్యమని, రాబోయే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## గ్రామసభలపై అవగాహన పెంచాలి - సీపీఎం విజ్ఞప్తి



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) గ్రామసభల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయాలని బోయినిపల్లి మండల సీపీఎం కన్వీనర్ గురిజాల శ్రీధర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామసభలకు ప్రజలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, సమాచార హక్కు చట్టంపై యువతకు అవగాహన కల్పించే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆశా, అంగన్వాడీ, పాఠశాల, విద్యుత్ తదితర విభాగాల సిబ్బందిని కూడా గ్రామసభలకు హాజరు చేయాలని జిల్లా స్థాయిలో ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.




## మహిళ భద్రతపై షీ టీమ్ అవగాహన

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ షీ టీమ్ బృందం బోయినిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది.గుడ్ టచ్--బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, మహిళా రక్షణ చట్టాలపై విద్యార్థులకు వివరించారు. వేధింపులు ఎదురైతే 87126 56425 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ పురోగతే లక్ష్యం కావాలి



- వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు : మైలారం రాము
- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కు ఘన సన్మానం - శుభాకాంక్షలు

వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పుల్కం రాజును శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం రాము ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మైలారం రాము మాట్లాడుతూ, వేములవాడ పట్టణ అభివృద్ధికి పుల్కం రాజు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పారదర్శకంగా పాలన సాగించాలని కోరారు. పట్టణంలో మౌళిక వసతుల అభివృద్ధి,శు

# హన్మక్కపల్లిలో చిరుత సంచారం

- లేగదూడ బలి, రైతుల్లో భయం
- లేగదూడ మృతిపై నష్టపరిహారం
- తక్షణ చర్యలు కోరిన సీపీఐ
- రైతుల భద్రతకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి
- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి : కడారి రాములు





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ విలీన గ్రామమైన హన్మక్కపల్లిలో చిరుతపులి దాడి ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు రోమాల భూమయ్యకు చెందిన లేగదూడను చిరుత దాడి చేసి చంపడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.జనావాసాల వద్దకు చిరుత రావడం ప్రమాదకరమని వేములవాడ నియోజకవర్గం సిపిఐ పార్టీ ఇంచార్జి కడారి రాములు పేర్కొన్నారు. పశువులపై దాడులు కొనసాగుతుండటంతో రైతులు పొలాలకు వెళ్లడానికే భయపడుతున్నారని తెలిపారు.చనిపోయిన లేగదూడ యజమానికి తక్షణ నష్టపరిహారం అందజేయాలని, అటవీ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని చిరుతను బంధించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇల్లంతకుంట--తంగళ్లపల్లి గుట్టల్లో సంచరిస్తున్న పెద్దపులిని కూడా పట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు, పశువుల రక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట వేములవాడ పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి ఎల్ల దేవరాజు, గాజుల పోశెట్టి తదితరులు ఉన్నారు.

## జీవన స్రవంతి సిరి మాతృభాషా కొండేల మారుతి



మంథని ( ప్రశ్న న్యూస్)జన జీవన ఔన్నత్య బాటకు మాతృ భాష మహా సిరి సంపద లాంటిదని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి అన్నారు..శనివారం నాడిక్కడ జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా స్థానిక మేరి మీడియా ట్రిక్స్ హైస్కూల్ తెలుగు పండితులను సత్కరించారు...తెలుగు పండితుల సత్కార కార్యక్రమం నకు హెడ్మిస్ట్రెస్ ముఖ్య అతిథి గా హాజరై తల్లిభాషను ఆదరిచాలని ఆమే ప్రసంగం లో కొరారు... తెలుగు పండితులు శ్రీమతి ఉషా, లలిత స్వప్న, కవిత, సుమలత, లను శాలువాలతో సన్మాన క్రమం నకు మంజుల టీచర్ సమన్వయకురాలిగా వ్యవహరించారు...స్వచ్ఛంద సంస్థ స్ఫూర్తి దాయక కార్యక్రమాల నిర్వహణలో సహరిస్తున్న మేరీ మీడియా ట్రిక్స్ హైస్కూల్ సిబందికి, యజమాన్య కు యం వి వై అద్యక్షుడు కొండేల మారుతి కృతజ్ఞతలు తెలిపారు..

## కరీంనగర్ నగర మేయర్, డిప్యూటీ మేయర్లకు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఘన సన్మానం - శుభాకాంక్షలు

- అభివృద్ధి - పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలి
- విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లాధ్యక్షులు : పాములపర్తి వేణుగోపాల చారి



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్‌గా కొలకాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు బాధ్యతలు చేపట్టిన



సందర్భంగా, అలాగే 49వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నం లక్ష్మీ--ప్రకాశ్ ఎన్నికైన సందర్భంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం శనివారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించింది.కరీంనగర్‌జిల్లా అధ్యక్షుడు పాములపర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ, నగర అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. నూతన మేయర్, డిప్యూటీ మేయర్‌లు పారదర్శకతతో, సమానత్వ దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణ సమాజ సమస్యల పరిష్కారానికి, చిన్న వ్యాపారులు, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవా భావంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, గౌరవ సలహాదారు వేమునూరి కనుక చారి, ఉపాధ్యక్షులు శానగొండ నరేష్, అధికార ప్రతినిధి గోగులకొండ శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి కరుణకంటి లక్ష్మీనారాయణ చారి, గంగాధర, కొత్తపల్లి, రామడుగు, చొప్పదండి మండలాల కన్వీనర్ దుంపటిపల్లి మురళి చారి, చొప్పదండి ప్రధాన కార్యదర్శి ఉదారం కనుక చారి, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి మేడిచెల్మి లక్ష్మయ్య చారి, విశ్రాంత ఉపాధ్యాయులు పెద్దపల్లి లక్ష్మయ్య చారి, బొంపెల్లి లక్ష్మీనారాయణ చారి, బొంపెల్లి దినేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పర్యటనకు గంభీరవుపేటలో కట్టుదిట్టమైన భద్రత

- హెలిప్యాడ్ ను పరిశీలించిన ఎస్పీ : మహేష్ బి. గితే



గంభీరావుపేట (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరవుపేట మండలంలో నేడు ఆదివారం ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పర్యటనను దృష్టిలో ఉంచుకుని గంభీరవుపేట మండలంలోని భద్రతా ఏర్పాట్లను,హెలిప్యాడ్ ప్రాంతాన్ని ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.పర్యటన సందర్భంగా బందోబస్తు విధుల్లో ప్రత్యేక దళాలను మోహరించి, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ పరిశీలనలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం

### అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి ఉత్సవాలు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కొల్చారం కళ్యాణం కమనీయం పెద్దమ్మతల్లి 4వ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కల్యాణోత్సవంతో పాటు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు ముదిరాజు సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.. అన్నదాన కార్యక్రమం తో పాటు భక్తులు నమ్మినవారికి కోరికలనుచ్చి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు జరిపారు అంతకుముందు సర్పంచ్ సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల రాంపూర్ గ్రామం పాడి పంటతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు..శ్రీ గత మూడు రోజుల నుంచి గ్రామంలో పండగ వాతావరణం జరగడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి తో పాటు దేవుని దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు వందలదిమంది భక్తులతో బోనాల ఊరేగింపు కమనీయంగా మారింది డబ్బులతో ఆటపాటలతో డీజే సౌండ్ బాక్సులు ముందు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య. ఉప సర్పంచ్ శ్రీశైలం ఆకుల రాజు కోడిచనం ప్రశాంత్ ముదిరాజ్ రవి ముదిరాజ్ కృష్ణ గంగరాజు బాలరాజు.ఆంజనేయులు. మంగమ్మ. మంద సోమశేఖర్ నర్సింలు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముకంటి సేవలో కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన వాయు లింగేశ్వరుడు స్వయంబగా వెలసిన శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి శనివారం ఉదయం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం విచ్చేశారు వారికి ఆలయ ఈవో బాపిరెడ్డి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం గురుదక్షిణామూర్తి దగ్గర వేద పండితులు ఆశీర్వాదాలు చేసి స్వామి అమ్మవారి తీర్థ ప్రసాదం తో పాటు స్వామి చిత్రపటాన్ని అందజేశారు. వీరితోపాటు మాజీ ఎంపీ ప్రముఖ సీనియర్ తెలుగుదేశం నాయకులు గల్లా జయదేవ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వారి సతీమణి రిషితా రెడ్డి ఈవో బాపిరెడ్డి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మరియు పాలక మండల సభ్యులు పాల్గొన్నారు.

## హోప్ పౌండేషన్ ఆద్వర్యంలో
# 172వ వారం అన్నదాన కార్యక్రమం



**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హోప్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ఆద్వర్యంలో హుడాకాలనీలోని హోప్పౌండేషన్ కార్యాలయం వద్ద ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. హోప్ పౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారంతో 172 వారానికి చేరుకుంది. ఈ సంధర్భంగా సుమారు 3100 మంది పేదప్రజలు పాల్గొని అన్నసమారాధన గావించారు. ప్రతి శనివారం ఇక్కడికి వచ్చి కడుపునిండ భోజనం చేస్తున్నామని పలువురు పేద ప్రజలు తెలిపారు. రోజంతా కష్టపడితేగాని పూటగడవదు, కాని ప్రతి వారం ఇక్కడ మాత్రం ఉచితంగా భోజనం లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హోప్ ఎ ఒండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంపుకు విశేష స్పందన



**శేర్లింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మియాపూర్ డివిజన్లోని శ్రీ సాయి కాలనీ గ్యాస్ గోదాం సమీపంలో శనివారం ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.క్యాంపులో స్థానికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కాలనీ, రెడ్డి కాలనీ, బీకే ఎంక్లేవ్ ప్రాంతాల నాయకులు కరీముల్లా, ప్రసాంత్ రెడ్డి, వెంకటరమణ, రామకృష్ణతో పాటు మోహన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## వటపత్రశాయి అలంకారంలో నృసింహుడు

**- వైభవంగా కొనసాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు**





**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఉదయం వటపత్రశాయి అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనమిచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఉదయం వటపత్రశాయి అలంకారంలో లక్ష్మీనరసింహస్వామి దర్శనమిచ్చారు. రాత్రి హంస వాహనంపై స్వామివారు ఊరేగనున్నారు. బ్రహ్మోత్సవాలు, వీకెండ్ కావడంతో యాదగిరిగుట్టకు భారీగా భక్తులు తరలివచ్చారు. కాగా లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారులు రద్దు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో
# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారుల కృతజ్ఞతలు**

**- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో సొంతింటి కల నెరవేరిందని హర్షం**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఒక కలగా ఉంటుందని, ఆ కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వల్ల నెరవేరిందని లబ్ధిదారులు పట్టాభి గంగవ్వ, శ్రీనివాస్, అపర్ణ, నరేష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వెంకట్రావుపల్లి సర్పంచి ఇరువాలా సంధ్య--మహేందర్, ఉప సర్పంచ్ మోకిడే మారుతి,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ చైర్మన్ కూస రవీందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లాధ్యక్షులు కౌడగాని వెంకటేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నల్లాల శ్రీకాంత్, పూదరి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో జరిగింది.

## రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం
# పెనుమార్పులు తీసుకురాబోతోంది

**- పేదల ఆదాయాన్ని పెంచి వారి జీవితాల్లో ఆనందం నింపుతామన్న సీఎం**

**- మార్చి చివరికల్లా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో 100 శాతం చెత్త సేకరణ**

**- సంక్షేమ పథకాల అమలులో దేశంలో ఏ రాష్ట్రం ఏపీకి సాటిరాదని వెల్లడి**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** పేద ప్రజల ఆదాయాన్ని పెంచి, వారి జీవితాల్లో ఆనందం నింపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శనివారం పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యర్థాల సేకరణ కోసం వినియోగించే స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. పౌరుషాల గడ్డ పల్నాడులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని ప్రశంసించారు. స్వచ్ఛత అనేది కేవలం రోడ్లు ఊడ్చే కార్యక్రమం కాదని, అది మన జీవన విధానంలో భాగం కావాలని ఉద్బోధించారు.

### సంక్షేమంలో మనమే నంబర్ వన్

రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో పెనుమార్పులు తీసుకురాబోతోందని చంద్రబాబు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్నామని, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో దేశంలో ఏ రాష్ట్రమూ ఏపీకి దరిదాపుల్లో లేదని ధీమా వ్యక్తం చేశారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం 2.0, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.

### మార్చి నెలాఖరుకు 100 శాతం చెత్త సేకరణ

రాష్ట్రంలో పేరుకుపోయిన 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఏర్పడిందని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 97 శాతం మున్సిపాలిటీల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరుగుతోందని, వచ్చే మార్చి నెలాఖరు కల్లా రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో 100 శాతం చెత్త సేకరణ పూర్తి చేస్తామని ప్రకటించారు. రాజమండ్రి, కర్నూలు, కడప, నెల్లూరులో రూ.1,254 కోట్లతో నిర్మిస్తున్న 'వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల'ను మార్చి 15 నాటికి వినియోగంలోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించామని, చెత్త నిర్వహణపై ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని సూచించారు. జపాన్‌లో రోడ్లపై చిన్న కాగితం ముక్క కూడా కనిపించదని, అక్కడి పౌరుల తరహాలో మనమూ అలవాట్లు మార్చుకోవాలని కోరారు.

### ఢిల్లీ ఏఐ సదస్సుపై కాంగ్రెస్ తీరు దారుణం

ఇటీవల ఢిల్లీలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ సదస్సు గురించి ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పార్టీ తీరుపై సీఎం తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "ప్రపంచంలోని పెద్ద కంపెనీలు, 60 దేశాల ప్రతినిధులు హాజరైన సదస్సులో.. యువత ప్రయోజనాలు కాపాడాల్సిన పార్టీలు అర్ధనగ్న ప్రదర్శనలు చేయడం నన్ను తీవ్రంగా బాధించింది. ఈ తరహా రాజకీయాలు దేశానికి నష్టం చేస్తాయి" అని ఆయన అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, పారిశ్రామికవేత్తలు పారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఆ అరాచక పాలనకు వ్యతిరేకంగా కూటమికి గొప్ప విజయాన్ని అందించారని తెలిపారు.

### అభివృద్ధి, ఉపాధిపై ప్రత్యేక దృష్టి

గతంలో తాను ఐటీకి ఇచ్చిన ప్రాధాన్యత వల్లే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. ఇప్పుడు విశాఖలో గూగుల్ డేటా సెంటర్, అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా 15,600 ఉద్యోగాలు ఇచ్చామని, రోడ్ల మరమ్మతులు చేపడుతున్నామని, కరెంటు చార్జీలు పెంచబోమని స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని 1000 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తామని, ట్రామా కేర్, డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అగ్రికల్చర్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటును పరిశీలిస్తామని, బస్టాండ్‌ను ఆధునీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అంతకుముందు సీఎం, ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను, డ్వాక్రా మహిళల ఉత్పత్తులను పరిశీలించి, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు.

# తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ఒత్తిళ్లు

**- రేవంత్ రెడ్డి వ్యూహం ఏంటి.?**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ అధిష్టానం వద్ద ఆయన పరపతి గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. వరుస విజయాలు తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి మాటకు తిరుగులేని పరిస్థితి కనిపిస్తోంది.

### కేబినెట్ మార్పులపై ఆచి తూచి అడుగులు

మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న స్థానాలతో పాటు పని చేయని వారిని తీసేసి కొత్త వారితో భర్తీ చేయాలన్న చర్చ కొంత కాలంగా జరుగుతోంది. అయితే ఇప్పుడున్న మంత్రులను కదిలించడం , కొత్తవారిని తీసుకోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తే ప్రమాదం ఉందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న టీమ్ తోనే సమన్వయం చేసుకుంటూ వెళ్లడం మేలని ఆయన ఆలోచనగా తెలుస్తోంది. అనవసరంగా కేబినెట్ ప్రక్షాళన చేసి అసంతృప్తికి తావివ్వడం కంటే పాలనపై దృష్టి పెట్టడమే ఉత్తమమని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు సమాచారం. కానీ ఆయనపై ఒత్తిడి పెరుగుతోంది. ఆశావహులు పలువురు తమ ప్రయత్నాలను ఢిల్లీ స్థాయి నుంచి చేసుకుంటున్నారు.

### సామాజిక సమీకరణాల లెక్కలు

మంత్రివర్గ విస్తరణ చేపడితే సామాజిక వర్గాల వారీగా సమతుల్యత పాటించడం రేవంత్ రెడ్డికి పెద్ద సవాలుగా మారనుంది. రెడ్డి సామాజిక వర్గంతో పాటు బీసీ, ఎస్సీ , మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆశావహుల జాబితా చాంతడంత ఉండటంతో ఎవరిని తీసుకున్నా మిగిలిన వారిలో అసహనం కలిగే అవకాశం ఉంది. ఈ కారణాల వల్ల రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడటం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై హైకమాండ్ నుండి రేవంత్ రెడ్డికి పూర్తి స్వేచ్ఛ లభించినట్లు సమాచారం. ఎవరిని మంత్రిగా తీసుకోవాలి, ఎవరిని తొలగించాలి అనే నిర్ణయాధికారం ఆయనకే వదిలేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి తక్షణమే ఈ ప్రక్రియను చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి వాళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### పరిషత్ ఎన్నికలు, గ్రేటర్ ఎన్నికల తర్వాతే ఆలోచన

బడ్జెట్ సమావేశాలు, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు వంటి కీలక రాజకీయ పరిణామాల తర్వాతే దీనిపై ఒక నిర్ణయం ఉండవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటి వరకు ప్రస్తుత మంత్రుల పనితీరును గమనించి ఆ తర్వాతే మార్పులు చేసే అవకాశం ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి తన పట్టును మరింత పెంచుకోవడం పైనే దృష్టి సారించారు. ఆశావహుల్ని ఎలా ఎదురు చూస్తూ ఉండేలా చేయనున్నారు.

## వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ బాధ్యతల స్వీకారం



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ శనివారం ప్రభుత్వ విప్ సమక్షంలో శనివారం ఘనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇద్దరూ తమ రాజకీయ ప్రస్థానం, అభివృద్ధి సంకల్పాన్ని వెల్లడించారు.

### ప్రజాసేవే లక్ష్యం -- పుల్కం రాజు

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ప్రజాసేవ లక్ష్యంగా 2006లో ఎంపీటీసీగా పోటీ చేసి ఓటమి పాలైనా సేవాభావాన్ని కొనసాగించానని తెలిపారు. 2014లో తన సతీమణి శ్రీలక్ష్మి 15వ వార్డు కౌన్సిలర్‌గా గెలిచి అభివృద్ధిలో భాగస్వామ్యులయ్యారని గుర్తుచేశారు.2017 నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు బీఆర్ఎస్ పార్టీ వేములవాడ టౌన్ అధ్యక్షుడిగా పనిచేశానని, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి కౌన్సిలర్‌గా గెలిచి ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించినట్లు వెల్లడించారు.

ఎమ్మెల్యే ఆది నాయకత్వంలో సీసీ కెమెరాలు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేసి వేములవాడను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

### రోల్ మోడల్ మున్సిపాలిటీ లక్ష్యం -- నరాల శేఖర్




వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నానని తెలిపారు. 21వ వార్డు కౌన్సిలర్‌గా తొలుత తన సతీమణి సౌజన్య ప్రజలకు సేవలందించినట్లు చెప్పారు.తదుపరి వరుసగా రెండు దఫాలుగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలిచి సేవలందించానని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. వేములవాడ పురపాలక సంస్థను రాష్ట్రంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తానని నరాల శేఖర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని కట్టడి చేయండి

## - కార్డుల సమయంలో వచ్చే ప్యారశ్యూట్ జర్నలిస్టులకు చెక్ పెట్టండి



- నిరంతరం ఫీల్డ్ లో ఉండే జర్నలిస్టులకు న్యాయం చేయాలి
- ఒక పత్రికలో పనిచేస్తూ మరో పత్రిక అక్రిడేషన్ కార్డు పొందేవారిని అనర్హులుగా ప్రకటించాలి
- అర్హులైన జర్నలిస్టులకు కార్డులు మంజూరు చేయాలి
- విద్యార్హత సర్టిఫికేట్ ల పరిశీలన పకడ్బందీగా ఉండాలి
- జిల్లాలో అక్రిడేషన్ కమిటీలు నిస్వార్థంగా వ్యవహరించాలి
- ఈసారైనా కఠినంగా అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని కట్టడి చేయాలి

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో అక్రిడేషన్ కార్డుల అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయి. నిరంతరం ఫీల్డ్‌లో పోరాటం చేసే జర్నలిస్టులకు కాకుండా కార్యక్రమాలు, ఈవెంట్ల సమయంలో ఒక్కసారి వచ్చి పోయే ప్యారశూట్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. వీరు నిజమైన ఫీల్డ్ జర్నలిస్టుల హక్కులను దెబ్బతీస్తున్నారు. అక్రిడేషన్ కార్డుల విషయంలో కఠిన నియమాలు అమలు చేసి, నిరంతరం ఫీల్డ్‌లో పోరాటం చేసే జర్నలిస్టులకు మాత్రమే ఈ కార్డులు అందేలా డీ పీ ఆర్ వో లు చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

### అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని కట్టడి చేయాలి

అక్రిడేషన్ కార్డుల వ్యాపారాన్ని ఈసారి కఠినంగా కట్టడం తప్పనిసరి. చాలా వరకు పత్రికా యజమానియాలకు అక్రిడేషన్ కార్డులు ఒక వ్యాపారంగా మారాయి. కొందరు డబ్బు చెల్లించి, పత్రికా పేరుతో కార్డులు పొందుతూ ఉన్నారు. ఇది జర్నలిజం వృత్తిని అవమానిస్తోంది. ప్రభుత్వం, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) కలిసి కఠిన గైడ్‌లైన్స్ రూపొందించాలి. ఉదాహరణకు, కార్డు ఇచ్చే ముందు జర్నలిస్టు రిపోర్టింగ్ రికార్డు, ప్రచురణలు పరిశీలించాలి. ఈ వ్యాపారాన్ని కట్టితే, నిజమైన రిపోర్టర్లకు గౌరవం వస్తుంది పేర్కొంటున్నారు.

ప్రెస్ మీట్ సమయంలో ఒక్కసారి వచ్చి కవరేజ్ పేరుతో హంగు అర్బాటం చేసే 'ప్యారశూట్ రిపోర్టర్లకు కార్డులు ఇవ్వకూడదని కోరుతున్నారు. నిరంతరం గ్రామాలు, జిల్లాల్లో, ప్రధాన నగరాలలో పోరాడి, సమస్యలు బయటపెడుతూ పనిచేసే ఫీల్డ్ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. వీరు వర్షాలు, ఎండ, చలి తట్టుకుని రోడ్డు మీద ఉంటూ నిత్యం సమస్యలపై రిపోర్టులు చేసే వీరికి మాత్రమే కార్డులు జారీ చేస్తే జర్నలిజం వృత్తిని గుర్తించినట్లుగా భావిస్తామని ఐ అండ్ టి ఆర్ కమిషనర్ ని కోరుతున్నారు.

### ఒక పత్రికలో పని చేస్తూ మరో పత్రికలో కార్డు పొందేవారు అనర్హులు

ఒక పత్రికలో ఉద్యోగం చేస్తూ, మరో పత్రిక అక్రిడేషన్ కార్డు పొందేవారిని తప్పనిసరిగా అనర్హులుగా ప్రకటించాలి. ఇది డబుల్ డిప్పింగ్. ప్రతి జర్నలిస్టు తన ప్రస్తుత ఉద్యోగ పత్రికకు మాత్రమే కార్డు అర్హత పొందాలి. ఎం పానెల్ అడ్డుపెట్టుకొని అర్హత గల రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డు దూరం చేయకూడదని కోరుతున్నారు. పీసీఐ గైడ్‌లైన్స్ ప్రకారం ఇది ఇప్పటికే నిషేధం, కానీ అమలు లోపం. ఈ నియమాన్ని కఠినంగా అమలు చేస్తే, వ్యాపార కార్డులు తగ్గుతాయి.

### అర్హులైన జర్నలిస్టులకు కార్డులు ఇవ్వండి

జీవో ప్రకారం విద్యార్హతలు ఉండి, రెండు సంవత్సరాల జర్నలిజం విద్య (ఎంసీఏ) చేసిన వారికి, జీవో ప్రకారం విద్యార్హత, అనుభవం, రిపోర్టింగ్ రికార్డు ఆధారంగా అర్హులైనవారికి కార్డులు త్వరగా మంజూరు చేయాలి. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్లు స్వీకరించి, 30 రోజుల్లో కార్డు అందించాలని తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి వ్యవస్థ లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బంది పడుతున్నారు.

### విద్యార్హత సర్టిఫికెట్ల పరిశీలన

జర్నలిజం(ఎంసీఏ) డిగ్రీ లేదా సంబంధిత కోర్సుల సర్టిఫికెట్లు విద్యార్హతలు కావాలి. ఫేక్ సర్టిఫికెట్లతో కార్డులు పొందేవారు ఎక్కువ. యూనివర్సిటీలతో లింక్ చేసి వెరిఫికేషన్ చేయాలి. సీనియార్టీ పేరుతో పత్రికా యజమాన్యాలు నకిలీ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లు దారిన పోయే దానయ్యక కూడా ఇస్తున్నారు. ఇది పక్కా విధానంతో జరిగితే, నాణ్యమైన జర్నలిస్టులు మాత్రమే ముందుండి సమాజ శ్రేయసుకు పాటుపడతారని అధికారులు ఆలోచించాలి.

### జిల్లా అక్రిడేషన్ కమిటీలు నిస్వార్థంగా వ్యవహరించాలి

గతంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు అనర్హులకు అక్రిడేషన్ కార్డులు అందించడంలో వాళ్లదే కీలక పాత్ర. వాళ్ల యూనియన్ సభ్యులకి అక్కడేషన్ కార్డులు ఇప్పించుకొని ఇతర యూనియన్ నాయకులను స్వార్థంతో కార్డులు రాకుండా చేశారు. వాళ్ల కుళ్ళ కుతంత్రాలు చూపారు. ఇలా నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్




కార్డులు రాకుండా అడ్డుకుంది కమిటీ సభ్యులు అంత దౌర్భాగ్యంగా వ్యవహరించారు వీళ్ళతో డిపిఆర్ఓలు చేతులు కలిపి అనాహులకు అక్రిడేషన్ కార్డులు అందించారు, ఎందుకు నిదర్శనమే నిజామాబాద్ జిల్లా డిపిఆర్ఓ వ్యవహారం. ఇప్పటికైన జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు రాజకీయ, వ్యక్తిగత ప్రభావాలకు లొంగకూడదు. నిస్వార్థంగా, పారదర్శకంగా పనిచేయాలి. కమిటీలో సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఉండాలి. రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తే మంచిది. ఈ సంస్కారాలు అమలు అయితే, తెలుగు జర్నలిజం మరింత బలపడుతుంది. ప్రభుత్వం, మీడియా సంస్థలు కలిసి చర్యలు తీసుకోవాలి. నిజ జర్నలిస్టుల గొంతుకు బలం చేకూరాలి. ఒక్క అనర్హుడికి అక్రిడేషన్ కార్డు జారీచేసిన ఆ కమిటీ సభ్యులతో పాటు డిపిఆర్ఓల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కోర్టును ఆశ్రయించి ఆ డిపిఆర్ఓ లపై కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. మరి నిజమైన జర్నలిస్టుకు న్యాయం జరగాలంటే కచ్చితంగా అధికారులు బాధ్యతతో పని చేయాల్సిందే.

# సిగరెట్ ఊదేస్తున్నారు

## సిగరెట్లకు బానిసవుతున్న విద్యార్థులు, యువత

- వాడవాడలా స్మోకింగ్ జోన్లు
- పేరుకే కోప్టా చట్టం.. అమలు మాత్రం శూన్యం
- విద్యా సంస్థలకు దగ్గరలో జోరుగా సిగరెట్ల అమ్మకాలు
- పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు
- ఆస్పత్రుల పాలవుతున్న యువత
- ఆందోళనలో విద్యార్థుల, యువత తల్లిదండ్రులు
- అధికారులు అరికట్టాలని విజ్ఞప్తి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సిగరెట్ తాగడం వల్ల అనారోగ్యబారిన పడతామని ఆరోగ్యనిపుణులు చెబుతున్నా కొందరు వ్యక్తులు దాని వ్యసనాన్ని మానుకోలేకపోతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం సిగరెట్ కు అలవాటు పడడం ఒకింత ఆందోళన వ్యక్తమవుతుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కడ చూసినా సిగరెట్ తాగేవారే దర్శనమిస్తున్నారు. చిన్నచిన్న హోటళ్ళు స్మోకింగ్ సెంటర్లుగా మారిపోయాయి. మేడ్చల్ సర్కిల్ కార్యాలయం పరిధిలో గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాల పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్ళ, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. కోప్టా చట్టం ప్రకారం స్కూల్ కు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని నిపుణులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏ బడి, గుడి, కాలేజీ, గల్లీలో, పబ్లిక్ ప్లేసుల్లో సిగరెట్ అమ్మకాలు, పక్కనే స్మోకింగ్ జోన్లు ఉన్నాయి. వాడవాడలా ఏర్పడుతున్న అనధికారిక స్మోకింగ్ జోన్లు ఇప్పుడు యువత భవిష్యత్ ను ఛిద్రం చేస్తున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, కోచింగ్ సెంటర్లు, ఆటో స్టాండ్లు, చిన్న కాఫీ షాపుల దగ్గర విద్యార్థులు, యువకులు గుంపులుగా నిలబడి, ఛాయ్ బంకులలో ఒకే దగ్గర కూర్చుని సిగరెట్ తాగడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. పెద్దలు హెచ్చరించినా వినడం లేదు. సంబంధిత శాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్స్ చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా దిగజారింది. సిగరెట్ తాగడం వల్ల విద్యార్థి దశలోనే ఆరోగ్యం క్షీణించి ఏమి చేయలేని స్థితిలోకి వెళుతున్నారు.

### విద్యార్థుల్లో పెరుగుతున్న ధూమపానం..

18 ఏళ్లు దాటిన యువకుల్లోనే ఎక్కువగా కనిపించిన సిగరెట్ అలవాటు ఇప్పుడు 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు స్టైల్ గా సినిమా హీరో లాగ రోడ్ల వెంబడి తాగడం ఈ మధ్య ఫ్యాషన్ గా మారింది. టీ దుకాణాలలో, గల్లీ కొట్టులలో ఒక్కో సిగరెట్ పీస్ గా అమ్మడంతో ఫ్రెండ్ తో ట్రై చేద్దాం అనే భావన ఇలా చిన్న చిన్న కారణాలే పెద్ద ప్రమాదంగా మారుతున్నాయి. సిగరెట్ తాగుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. ఒకవైపు



తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నా, దీనిపై పట్టించుకునే అధికారులెవరూ కనిపించడం లేదు.

### పెరుగుతున్న క్యాన్సర్ కేసులు..

రోజుకు 4, 5 సిగరెట్లు తాగేవారిలో 10 ఏళ్లకు పైగా అలవాటు కొనసాగిన వారిలో లంగ్ క్యాన్సర్ తో పాటు, థ్రోట్ క్యాన్సర్, హార్ట్ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ప్రభుత్వాసుపత్రులకు సైతం స్మోకింగ్ వల్ల వచ్చే కేసులు గత కొన్నేళ్లలో రెట్టింపయ్యాయని, చిన్న పిల్లలు పొగతాగడాన్ని అడ్డుకోకుంటే వారి భవిష్యత్ నాశనం అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ధూమపానం చేసే వ్యక్తికి మాత్రమే కాకుండా అతని పక్కనున్న వారికి కూడా అనారోగ్యం క్యాన్సర్ బారిన పడే ప్రమాదం వెంటాడుతుంది. పిల్లల్లో ఆస్తమా, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు పెరిగిపోవడానికి ఇదీ ప్రధాన కారణమని ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

### అధికారులు ఏం చేస్తున్నారు.?

పట్టణాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పే కోప్ట చట్టం పేరుకే ఉంది. సిగరెట్ అమ్మకానికి లైసెన్స్ లేదు. విద్యా సంస్థలకు 100 మీటర్ల దూరంలో టొబాకో అమ్మకం నిషేధం. మైనర్లకు సిగరెట్ అమ్మడం నేరం అన్న విషయాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## యువమోర్చా నేతలపై

# థర్డ్ డిగ్రీ అత్యంత దుర్మార్గం

### - తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) నేతలపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ దాడులకు తెగబడ్డారని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే ఈ దారుణం జరిగిందని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. వివరాల్లోకి వెళితే, ఇటీవల జరిగిన 'ఏఐ గ్లోబల్ సమ్మిట్'లో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు దేశానికి తలవంపులు తెచ్చిందని ఆరోపిస్తూ బీజేపీ నిరసనకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో, బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బయలుదేరిన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేశ్ కుండెతో పాటు ఇతర నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని రామచందర్ రావు తెలిపారు. ఇది ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమేనని అన్నారు. అంతేకాకుండా, అరెస్టు చేసిన నాయకులను పోలీస్ వ్యాన్‌లో తరలిస్తుండగా, వారి పట్ల అసభ్య పదజాలం వాడుతూ థర్డ్ డిగ్రీ ప్రయోగించడం హేయమైన చర్య అని విమర్శించారు. కేవలం ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ మెప్పు పొందడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఇంతటి దిగజారుడు చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. పోలీసులు తమ విధులను పక్కనపెట్టి, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న కార్యకర్తల్లా వ్యవహరించడం మానుకోవాలని హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నది జాతీయ పార్టీ అయిన బీజేపీ అనే స్పృహ పోలీసులకు ఉండాలని గుర్తుచేశారు. ఈ దాడి ఘటనపై తక్షణమే స్పందించాలని, బీజేవైఎం నాయకులను దుర్భాషలాడి, దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై విచారణ జరిపి, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు. అంతేకాకుండా, బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## చొరబాటుదారులను

# ఏరివేయడం సాధ్యమే

### - అసోంలో అమిత్ షా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని కామ్‌రూప్‌లో పోలీస్ శాఖ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ వలసదారులను కేవలం ఓటరు జాబితా నుంచి మాత్రమే కాదని, దేశం నుంచి కూడా తొలగిస్తామని అన్నారు. చొరబాటుదారులు ఆక్రమించిన స్థలాల నుంచి వారిని తరిమికొడితే మరోచోట నివాసం ఏర్పరుచుకునే అవకాశం ఉందని, కాబట్టి వారిని దేశం నుంచే పంపించివేయాలని అన్నారు. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. వారు చెప్పిన మాటలు విశ్వసించవద్దని, ఎందుకంటే వారికి చొరబాటుదారులే ఓటు బ్యాంకు కాబట్టి వారిని పంపించలేరని అన్నారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు అసోంకు ముప్పుగా పరిణమించాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి వస్తే కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో అసోంను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

# కొండాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

### - రూ.1,400 కోట్ల విలువైన భూమికి రక్షణ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగర శివారులోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన కొండాపూర్‌లో కబ్జాకు గురైన సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. దీని విలువ బహిరంగ మార్కెట్‌లో దాదాపు రూ.1,400 కోట్లు ఉంటుందని అంచనా. అధికారులు ఆక్రమణలను తొలగించి, శనివారం ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండాపూర్‌లోని సర్వే నంబర్ 78 నుంచి 93 పరిధిలో రాజరాజేశ్వరి నగర్ కాలనీ పేరుతో 1993లో గ్రామపంచాయతీ లేఅవుట్ వేశారు. ఈ లేఅవుట్‌లో ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 5 ఎకరాలు, పాఠశాలకు ఒక ఎకరా, పార్కులకు ఎకరాకు పైగా, కమ్యూనిటీ హాల్ కోసం 2181 గజాల స్థలాన్ని కేటాయించారు. అయితే, కాలక్రమేణా ఈ విలువైన స్థలాలు కబ్జాకు గురయ్యాయి. పాఠశాల స్థలంలో అపార్ట్‌మెంట్, కమ్యూనిటీ హాల్ స్థలంలో ప్రైవేటు దుకాణాలు, షెడ్లు వెలిశాయి. ఈ ఆక్రమణల వెనుక బడాబాబులు ఉన్నారని, ప్రజావసరాల కోసం కేటాయించిన భూములను కాపాడాలని రాజరాజేశ్వరి నగర్ కాలనీ సంక్షేమ సంఘం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. లేఅవుట్‌లోని ప్లాట్లు ఎల్ఆర్ఎస్ అయినప్పుడు, పార్కులు, ప్రజావసరాల స్థలాలు ఎలా ఆక్రమణదారుల సొంతమవుతాయని వారు ప్రశ్నించారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, అధికారులను క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశించారు. లేఅవుట్ ప్రకారం ఆ భూములు ప్రజావసరాలకు చెందినవేనని నిర్ధారించుకున్న అధికారులు, వెంటనే ఆక్రమణలను తొలగించి, భూమి చుట్టూ ఫెన్సింగ్ వేశారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని తమ సమస్యకు హైడ్రా పరిష్కారం చూపడంతో రాజరాజేశ్వరి నగర్‌లోని సుమారు 5 వేల కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి. తమకు అండగా నిలిచిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588